# తొలి అక్షరం

చైర్మెన్ & చీఫ్ ఎడిటర్ పస్తం సైదులు

తెలుగు దిన పత్రిక


ఎడిటర్: పి.సైదులు, సంపుటి : 02 సంచిక - 63 పేజీలు - 6 ఆదివారం 26 జనవరి 2025


## పద్మ పురస్కారాలకు ఎంపికైన ప్రముఖులకు సీఎం రేవంత్ రెడ్డి అభినందనలు..!

**తొలి అక్షరం/హైదరాబాద్,జనవరి25:** పద్మ విభూషణ్, పద్మ భూషణ్, పద్మ శ్రీ పురస్కారాలకు ఎంపికైన తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల ప్రముఖులకు సీఎం రేవంత్ రెడ్డి అభినందనలు తెలిపారు. వైద్యరంగంలో విశేష సేవలు అందించిన డాక్టర్ డీ నాగేశ్వర్‌రెడ్డికి పద్మవిభూషణ్, సినిమా రంగంలో తనదైన ముద్ర వేసిన నందమూరి బాలకృష్ణకు పద్మ భూషణ్ అందించారని పేర్కొన్నారు.ప్రజా వ్యవహారాల విభాగంలో మంద కృష్ణ మాదిగకు, కళలు, సాహిత్యం, విద్యావిభాగాల్లో కేఎల్ కృష్ణ, మాడుగుల నాగఫణిశర్మ, దివంగత మిర్యాల అప్పారావు, రాఘువేంద్రాచార్య పంచముఖిలకు పద్మశ్రీ పురస్కారాలు దక్కడం పట్ల సీఎం హర్షం వ్యక్తం చేశారు. వారు ఎంచుకున్న రంగంలో చేసిన కృషి.. అంకితభావమే వారిని దేశంలోని ఉన్నత పురస్కారాలకు ఎంపికయ్యేందుకు కారణమయ్యాయని ఆయన పేర్కొన్నారు.

## పద్మ పురస్కారాల ప్రకటన..

- దువ్వూరి నాగేశ్వర్‌రెడ్డికి పద్మవిభూషణ్, నటుడు బాలకృష్ణకు పద్మభూషణ్..






**తొలి అక్షరం/న్యూఢిల్లీ,జనవరి 25:** కేంద్రం ప్రభుత్వం శనివారం పద్మ పురస్కారాలను ప్రక టించింది. వివిధ రంగాల్లో విశేష సేవలు అంది ంచిన వారికి భారత గణతంత్ర దినోత్సవం సంద ర్భంగా పద్మ అవార్డులు ప్రకటించడం ఆనవా యితీగా వస్తున్నది. ఈసారి మొత్తం 139 మందికి కేంద్రం పద్మ పురస్కారాలను ప్రకటిం చింది. ఇందులో ఏడుగురికి పద్మవి భూషణ్, 19 మందికి పద్మభూషణ్, 113 మందికి పద్మశ్రీ అవార్డులకు ఎంపిక చేసింది. తెలంగాణ నుంచి ఇద్దరికి పద్మ అవార్డులు వరించాయి. నాగేశ్వం రెడ్డికి (వైద్యరంగం) పద్మభూ షణ్ అవార్డుకు ఎంపికయ్యారు. మంద కృష్ణ మాదిగ (ప్రజావ్య వహారాలు) పద్మశ్రీ అవార్డుకు ఎంపిక చేసింది. ఏపీ నుంచి ఐదుగురు పద్మ అవార్డులకు ఎంపిక య్యారు. కళల విభాగంలో హీరో బాలకృష్ణకు పద్మభూషణ్ అవార్డును కేంద్రం ప్రకటించింది. అలాగే, కేజీఎఫ్ నటుడు అనంత్ నాగ్‌కు పద్మ భూషణ్, ప్రముఖ తమిళ హీరో అజిత్‌కుమార్‌కు పద్మభూషణ్, ప్రముఖ సినీ నటి, నృత్యకళాకారిణి శోభనకు పద్మభూషణ్ అవార్డులను ప్రకటిం చింది. కేఎల్ కృష్ణ (సాహి త్యం-విద్యారంగం), మాడుగుల నాగఫణి శర్మ (కళలు), మిర్యాల అప్పారావు (కళలు-మరణాన ంతరం), వాదిరా జు రాఘవేంద్రాచార్య పంచము ఖి(సాహిత్యం-విద్యారంగం)కు పద్యశ్రీ అవార్డులు వరించాయి.



## నేటి నుంచే ఆ నాలుగు పథకాలకు శ్రీకారం

- గ్రామసభల్లో వచ్చిన దరఖాస్తుల ఆధారంగా లబ్ధిదారుల ఎంపిక
- అర్హుల్లో ఒక్కరికి అన్యాయం జరగొద్దు..అనర్హులకు చోటు దక్కొద్దు
- పథకాల అమలుపై అధికారులు, మంత్రులతో సిఎం రేవంత్ సమీక్ష
- గ్రామానికో అధికారి చొప్పన పథకాల అమలుకు ఆదేశాలు

**తొలి అక్షరం/హైదరాబాద్,జనవరి25:** గతంలో హామీ ఇచ్చిన విధంగా ఆదివారం నుంచి నాలుగు కొత్త పథకాలు ప్రారంభిస్తామని తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి తెలిపారు. రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, ఇందిరమ్మ ఇళ్లు, రేషన్ కార్డుల పంపిణీ పథకాలను ప్రారంభించనున్నట్లు చెప్పారు. ఇంటిగ్రేటెడ్ కమాండ్ కంట్రోల్ సెంటర్‌లో మంత్రులు, అధికారులతో ఆయన పథకాల అమలుపై సమీక్ష నిర్వహించారు. సంక్షేమ పథకాల అమలుపై చర్చించారు. గ్రామాల్లోని లబ్ధిదారులకు ప్రభుత్వ పథకాలు అందేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. నిజమైన లబ్ధిదారుల్లో ఏ ఒక్కరికీ అన్యాయం జరగవద్దని సూచించారు. అనర్హులకు లబ్ధి చేకూరిస్తే ఆయా అధికారులపై చర్యలు తప్పవని హెచ్చరించారు. రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, ఇందిరమ్మ ఇండ్లు, రేషన్ కార్డులు నాలుగు పథకాలను తెలంగాణ సర్కార్ లాంఛనంగా ప్రారంభించనుంది. హైదరాబాద్ మినహా రాష్ట్రంలోని అన్ని మండలాల్లో మండలానికో గ్రామాన్ని ఎంపిక చేయాలని ప్రభుత్వం అధికారులను ఆదేశించింది. నాలుగు పథకాలకు ఒక్కో పథకానికి ఒక్కో అధికారి చొప్పున గ్రామానికి నలుగురు మండలస్థాయి అధికారులను నియమించాలని తెలిపింది. ఫిబ్రవరి మొదటివారం నుంచి మార్చి 31లోగా రాష్ట్రంలోని మిగతా గ్రామాల్లో లబ్దిదారులకు పథకాలు అమలు జరిగేలా చర్యలు తీసుకోవాలని పేర్కొంది. మార్చి 31 లోపు నాలుగు పథకాలు వంద శాతం అమలు జరిగేలా చూడాలి.. నిజమైన లబ్దిదారులకు ఒక్కరికి కూడా అన్యాయం జరగొద్దు.. అనర్హులకు లబ్ధి చేకూరిస్తే అధికారులపై చర్యలు తప్పవని సర్కార్ హెచ్చరించింది.

వివరాలు 2లో

## పండగ వాతావరణంలో పథకాల ప్రారంభం

- మండలానికో గ్రామం ఎంపిక చేసి అందచేత
- గ్రామసభలో లబ్ధిదారులు హాజరయ్యేలా చూడాలి
- కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్‌లో సిఎస్ ఆదేశాలు



**తొలి అక్షరం/హైదరాబాద్,జనవరి25:** రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మక రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రేషన్ కార్డుల జారీ, ఇందిరమ్మ ఇండ్ల పథకాలను రాష్ట్రంలోని ప్రతీ మండలంలో ఒక గ్రామాన్ని ఎంపిక చేసి అర్హులైన వారందరికీ అందించాలని నిర్ణయించిం దని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి వెల్లడించారు. ఈ పథకాల ప్రారంభో త్సవ కార్యక్రమం పండగ వాతావరణంలో నిర్వహించాలని కలెక్టర్లను సిఎస్ ఆదేశించారు. ఈ సభకు లబ్దిదారులందరూ హాజరయ్యే విధంగా చర్యలు తీసుకోవాలని అన్నారు. ప్రతీ పథకానికి సంబంధించి లబ్దిదారుల జాబితాను గ్రామసభలో ప్రముఖంగా ప్రదర్శించాలని తెలిపారు. జాతీయ పర్వదినమైన గణతంత్ర దినోత్సవంనాడు ఈ పథకాలను ప్రారంభిస్తున్న నేపథ్యంలో జిల్లా కలెక్టర్లతో సి.ఎస్ శాంతి కుమారి సచివాలయం నుండి వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. రాష్ట్ర ప్రభుత్వ ఆర్థిక శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి

వివరాలు 2లో

## ప్రతి అవినీతి వెనకగా గంగుల హస్తం

- ఆయన ఏనాడూ అభివృద్ధి గురించి పట్టించుకోలేదు
- కరీంనగర్ మేయర్ సునీల్ రావు సంచలన వ్యాఖ్యలు

**తొలి అక్షరం/కరీంనగర్,జనవరి25:** కరీంనగర్ భారాస ఎమ్మెల్యే, మాజీ మంత్రి గంగుల కమలాకర్‌పై కరీంనగర్ మేయర్ సునీల్ రావు తీవ్ర ఆరోపణలు చేశారు. కేంద్ర మంత్రి బండి సంజయ్ సమక్షంలో భాజపాలో చేరిన అనంతరం సునీల్ రావు మాట్లాడారు. 'తెదేపా నుంచి వచ్చినప్పటికీ.. ఇప్పటికీ గంగుల కమలాకర్ ఆర్థిక పరిస్థితి ఏంటి? టెండర్ల తర్వాత కమిషన్లు ముడితే చాలు.. ఆ తర్వాత గంగుల కనిపించరు. ఆ పనుల గురించి అసలు పట్టించుకోరు. కరీంనగర్‌లో జరిగిన ప్రతి కుంభకోణం వెనక ఆయన పాత్ర ఉంది. బండి



సంజయ్ కృషితోనే కరీంనగర్ నగర అభివృద్ధి జరిగిందని అన్నారు. అభివృద్ధి కోసమే తాను బిజెపిలో చేరానని అన్నారు. కరీంనగర్ అభివృద్ధిని గంగుల కమలాకర్ ఏనాడూ పట్టించుకోలేదు. డ్రైనేజీ నీళ్లు

వివరాలు 2లో



## కెసిఆర్ సోదరి సకలమ్మ మృతి

- నివాళి అర్పించిన కెసిఆర్ తదితరులు

**తొలి అక్షరం/హైదరాబాద్,జనవరి25:** బీఆర్ఎస్ అధినేత కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు సోదరి చీటి సకలమ్మ (82) కన్నుమూశారు. గత కొంత కాలంగా అనారోగ్యంతో బాధపడుతూ హైదరాబాద్‌లోని ఓ వైద్యశాలలో చికిత్స పొందుతున్న ఆమె శుక్రవారం రాత్రి తుదిశ్వాస విడిచారు. శనివారం ఉదయం మునిరాబాద్‌లోని

వివరాలు 2లో

## లక్ష్యం దిశగా దేశం పయనం

- ఈ గణతంత్రం మనకు ప్రత్యేకం
- విముక్తి ప్రదాతలను స్మరించుకునే సమయం
- జాతికిచ్చిన సందేశంలో రాష్ట్రపతి ముర్ము



**తొలి అక్షరం/న్యూఢిల్లీ,జనవరి 25:** ఈ గణతంత్ర దినోత్సవం మనకు మరింత ప్రత్యేకమైందని రాష్ట్రపతి ద్రౌపది ముర్మ అన్నా రు. రాజ్యాంగం అమల్లోకి వచ్చి 75 ఏళ్లు అవుతోంది. దేశం మొత్తం గర్వించదగిన సందర్భం ఇది. మన లక్ష్యాల దిశగా నిజమై న ప్రయాణం సాగుతోందని ఆమె అన్నారు. గణతంత్ర దినోత్సవం సందర్భంగా జాతిని ఉద్దేశించి రాష్ట్రపతి ద్రౌపదీ ముర్మ ప్రసంగించారు. 'అంతర్జాతీయంగా నాయకత్వం వహించేలా భారత్ ఎదిగింది. భరతమాత విముక్తి కోసం

వివరాలు 2లో

## కేంద్రం నిధులిస్తోంది.. మోడీ ఫోటో పెట్టాల్సిందే



- ఇళ్లకు ఇందిరమ్మ పేరు పెడితే ఊరుకునేది లేదు
- రేషన్ కార్డులపైనా ప్రధాని ఫోటో ఉండాల్సిందే
- లేకుంటే ఉచిత రేషన్ పంపిణీని ఆపేస్తాం
- కేంద్రమంత్రి బండి సంజయ్ హెచ్చరిక

**తొలి అక్షరం/కరీంనగర్,జనవరి25:** ప్రధాన మంత్రి ఆవాస్ యోజన పేరుతో కేంద్రం మంజూరు చేసిన ఇళ్లకు 'ఇందిరమ్మ' పేరు పెడతానంటే ఒక్క ఇల్లు కూడా మంజూరు చేసే ప్రసక్తే లేదని కేంద్ర మంత్రి బండి సంజయ్ తేల్చి చెప్పారు. ఇందిరమ్మ ఇళ్లు, రేషన్ కార్డులపై కేంద్ర మంత్రి బండి సంజయ్ సంచలన వ్యాఖ్యలు చేశారు.

వివరాలు 2లో

## తెలంగాణ హైకోర్టులో నలుగురు న్యాయమూర్తుల ప్రమాణస్వీకారం

**తొలి అక్షరం/హైదరాబాద్,జనవరి25:** తెలంగా ణ హైకోర్టుకు కొత్తగా నియమితులైన నలుగు రు అదనపు న్యాయమూర్తులు శనివారం ప్రమాణస్వీకారం చేశారు. జస్టిస్ రేణుకా యారా, జస్టిస్ నందికొండ నర్సింగ్ రావు, జస్టిస్ ఇ తిరుమలదేవి, జస్టిస్ బీఆర్ మధు సూదన్‌రావుతో హైకోర్టు చీఫ్ జస్టిస్ సుజయ్ పాల్ ప్రమాణం చేయించారు.ఇంతకుముందు రేణుక యారా సిటీ సివిల్ కోర్టు చీఫ్ జడ్జిగా, నందికొండ నర్సింగ్ రావు సిటీ స్మాల్ కాజెస్ కోర్టు చీఫ్ జడ్జిగా, తిరుమలాదేవి హైకోర్టు రిజిస్ట్రార్ జనరల్, విజిలెన్స్ రిజిస్ట్రార్‌గా, బీఆర్ మధుసూదన్ రావు హైకోర్టు రిజిస్ట్రార్ (పరిపాలన)గా బాధ్యతలు నిర్వర్తించారు.ఇక 42 మంది న్యాయమూర్తులు ఉండాల్సిన తెలంగాణ హైకోర్టులో ప్రస్తుతం 26 మంది సేవలందిస్తున్నారు. ఈ నలుగురి నియామకంతో ఆ సంఖ్య 30కి చేరింది.

## గణతంత్ర దినోత్సవ వేడుకలు

### - నేడు హైదరాబాద్‌లో ట్రాఫిక్ ఆంక్షలు



**తొలి అక్షరం/హైదరాబాద్,జనవరి25:** గణతంత్ర దినోత్సవ వేడుకల సందర్భంగా హైదరాబాద్‌లో ఆదివారం ట్రాఫిక్ అంక్షలు అమల్లోకి రానున్నాయి. సిక్రింద్రాబాద్ పరేడ్ గ్రాండ్స్‌లో

వివరాలు 2లో

## ప్రతి అవినీతి వెనకగా గంగుల హస్తం

(మొదటి పేజీ తరువాయి)

మళ్లించకుండా మానేరు రివర్ ఫ్రంట్ పేరిట నిధులు వృథా చేశారు. నగర అభివృద్ధి ఆగిపోవద్దని నేను ఇంతకాలం సైలెంట్‌గా ఉన్నా. చెక్‌డ్యామ్‌లు ఎందుకు కొట్టుకుపోయాయి? చెక్‌డ్యామ్‌లు, రోడ్ల కాంట్రాక్టర్లంతా గంగుల బినామీలే. నాకు మేయర్ పదవి రాకుండా ఆనాడే అడ్డుపడ్డారు. కేవలం కేంద్ర నిధులతోనే నగర అభివృద్ధి జరిగింది. కరీంనగర్ మున్సిపల్ కార్పొరేషన్‌పై కాషాయ జెండా ఎగురవేస్తాం. మరికొంత మంది కార్పొరేటర్లు భాజపాలో చేరుతారు‘ అని సునీల్‌రావు తెలిపారు.

## కెసిఆర్ సోదరి సకలమ్మ మృతి

(మొదటి పేజీ తరువాయి)

ఆమె నివాసానికి చేరుకున్న కేసీఆర్.. సోదరి పార్థివదేహానికి నివాళులర్పించారు. వారి కుటుంబ సభ్యులు, బంధువులను ఓదార్చారు. కెసిఆర్‌తో పాటు కెటిఆర్, హరీష్ రావు తదితరులుకూడా నివాళి అర్పించారు.సకలమ్మ అంతిమయాత్ర కొనసాగుతున్నది. పూడూరులోని స్మశానవాటికలో ఆమె అంత్యక్రియలు జరిగాయి. అంతిమయాత్రలో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, ఎమ్మెల్యే హరీశ్ రావు, ఇతర కుటుంబ సభ్యులు పాల్గొన్నారు. కాగా, కేసీఆర్‌కు సకలమ్మ 5వ సోదరి. ఆమె స్వగ్రామం రాజన్న సిరిసిల్ల జిల్లా ఎల్లారెడ్డిపేట మండలం పెదిర. భర్త హన్మంతరావు కొన్నేండ్ల క్రితమే మృతిచెందారు. వారికి ముగ్గురు కుమారులు ఉన్నారు.

## నేడు మందు, మాంసం దుకాణాలు బంద్

**తొలి అక్షరం/వరంగల్,జనవరి25:** గణతంత్ర దినోత్సవం పురస్కరించుకుని తెలుగు రాష్ట్రాల్లో ఆదివారం వైన్ షాపులు, మాంసం దుకాణాలు బంద్ కానున్నాయి. శనివారం రాత్రి నుంచి ఎలాంటి జంతువులను వధించరాదని, అన్ని చికెన్, మటన్, చేపల మార్కెట్లు రేపు మూసివేయాలని అధికారులు సూచించారు. ఉల్లంఘిస్తే కఠినచర్యలు తీసుకుంటామని హెచ్చరించింది. చాలా పట్టణాల్లో ఇవే తరహా ఆదేశాలు జారీ అయ్యాయి.

## 12మందికి పోలీస్ విశిష్ట సేవా మెడల్స్




**తొలి అక్షరం/హైదరాబాద్,జనవరి25:**స్వాతంత్ర్య, గణతంత్ర దినోత్సవాలను పురస్కరించుకుని కేంద్ర హోంశాఖ యేటా రెండు సార్లు పోలీసు పతకాలను ప్రకటిస్తుందనే విషయం తెలిసిందే. దీనిలో భాగంగా రిపబ్లిక్ డేను పురస్కరించుకుని తాజాగా పోలీసు పతకాలను ప్రకటించింది. దేశవ్యాప్తంగా మొత్తం 942 మంది ఇలా గ్యాలంట్రీ/సర్వీసు పతకాలకు ఎంపికయ్యారు. శనివారం అవార్డుల జాబితాను ప్రకటించింది. ఇందులో 746 మందికి పోలీస్ విశిష్ట సేవా (మెడల్ ఫర్ మెరిటోరియస్ సర్వీస్), 101 మందికి రాష్ట్రపతి విశిష్ట సేవా పతకాలు, 95 మందికి మెడల్ ఫర్ గ్యాలంట్రీ, ఇద్దరికి ప్రెసిడెంట్ మెడల్ ఫర్ గ్యాలంట్రీ పతకాలను ప్రకటించింది. ఈ పతకాలలో తెలంగాణ నుంచి 12 మందికి పోలీస్ విశిష్ట సేవా (మెడల్ ఫర్ మెరిటోరియస్ సర్వీస్) మెడల్స్ దక్కాయి. అలాగే తెలంగాణ నుంచి పోలీస్ కమిషనర్ విక్రమ్ సింగ్ మన్, ఎస్పీ మెట్టు మాణిక్ రాజ్ రాష్ట్రపతి విశిష్ట సేవా పతకాలకు ఎంపిక య్యారు. ఇక ఏపీ నుంచి చీఫ్ హెడ్ వార్డర్ కడాలి అర్జున రావు, వార్డర్ ఉండ్రాజవరపు వీరవెంకట సత్యనారాయణకు కరెక్షనల్ సర్వీస్ విభాగంలో పోలీస్ విశిష్ట సేవా పతాలకు ఎంపికయ్యారు.

## త్రిపుర గవర్నర్ ఇంద్రసేనారెడ్డి ఫోన్ కూడా ట్యాపింగ్

**తొలి అక్షరం/హైదరాబాద్,జనవరి25:** ఫోన్ ట్యాపింగ్ కేసులో కీలక పరిణామం చోటుచేసుకుంది. త్రిపుర గవర్నర్ ఇంద్రసేనా రెడ్డి ఫోన్‌ను కూడా ట్యాప్ చేసినట్లు గుర్తించారు. 2023 నవంబర్ 15 నుంచి 30 మధ్య 15 రోజుల పాటు ట్యాప్ అయినట్లు తెలిసింది. ఇందులో భాగంగా ఆయన పీఏ నిన్న విచారణకు హాజరయ్యారు. 2023 డిసెంబర్ అధికార మార్పిడి తర్వాత ఫోన్ ట్యాపింగ్ వెలుగులోకి వచ్చింది. బీజేపీ నేత అయిన ఇంద్రసేనా రెడ్డి 2023 గవర్నర్‌గా నియమితులయ్యారు.

## గణతంత్ర దినోత్సవ వేడుకలు

(మొదటి పేజీ తరువాయి)

రిపబ్లిక్ డే, రాజ్ భవన్ ఎట్ హోం కార్యక్రమాల దృష్ట్యా ట్రాఫిక్ ఆంక్షలు విధించనున్నారు. జనవరి 26న ఉదయం 7.30 గంటల నుంచి 11.30 వరకు సికింద్రాబాద్ పరేడ్ గ్రౌండ్స్ పరిసరాల్లో, సాయంత్రం 4 గంటల నుంచి 7 గంటల వరకు రాజ్ భవన్ పరిసరాల్లో పోలీసులు ట్రాఫిక్ ఆంక్షలు విధించారు.పంజాగుట్ట, గ్రీన్‌ల్యాండ్స్, బేగంపేట్, సికింద్రాబాద్ పరేడ్ గ్రౌండ్స్ మార్గంలో వచ్చే వాహనాదారులు ప్రత్యామ్నాయ మార్గాల్లో వెళ్లాలని ట్రాఫిక్ పోలీసులు సూచించారు. పరేడ్ గ్రౌండ్స్ పరిసర ప్రాంతాలైన టివోలీ ఎక్స్ రోడ్స్, ఎ÷-లాజా ఎక్స్ రోడ్స్ మార్గాలను మూసివేయనున్నట్లు తెలిపారు. సికింద్రాబాద్ రైల్వేస్టేషన్‌కు వెళ్లే ప్రయాణికులు కాస్త ముందుగా బయల్దేరి రైల్వేస్టేషన్‌కు చేరుకోవాలని పోలీసులు సూచించారు.

## నేటి నుంచే ఆ నాలుగు పథకాలకు శ్రీకారం

(మొదటి పేజీ తరువాయి)

సంక్షేమ పథకాల కోసం లక్షలాది దరఖాస్తులు వచ్చాయని ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క తెలిపారు. లబ్దిదారుల వెరిఫికేషన్ కోసం గ్రామసభలు నిర్వహించామని, ఇచ్చిన హామీ మేరకు రేపటి నుంచి పథకాల ప్రారంభిస్తామన్నారు. మంత్రులు తుమ్మల నాగేశ్వర్ రావు, ఉత్తమ్ కుమార్ రెడ్డి, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డితో కలిసి భట్టి విక్రమార్క మీడియాతో మాట్లాడారు. పవిత్రమైన గణతంత్ర దినోత్సవం రోజున ఇచ్చిన మాట ప్రకారం నాలుగు పథకాలు ప్రారంభిస్తున్నామన్నారు. మండలానికి ఒక గ్రామం యూనిట్‌గా తీసుకొని నాలుగు పథకాలు అమలు చేస్తున్నామని భట్టి విక్రమార్క తెలిపారు. అర్హత కలిగిన ప్రతి వ్యక్తికి పథకాలు అందిస్తామని, మార్చి వరకు ప్రక్రియ పూర్తి చేస్తామని భట్టి స్పష్టం చేశారు. పథకాల్లో ఎలాంటి సీలింగ్ లేదని, అర్హులందరికీ అందిస్తామన్నారు. ఇండ్లు, రేషన్ కార్డుల కోసం ఎక్కువ దరఖాస్తులు వచ్చాయన్నారు. వ్యవసాయం చేసే ప్రతీ ఒక్కరికి రైతు భరోసా ఇస్తామని భట్టి వివరించారు. నాలుగు కొత్త పథకాలు ప్రారంభించబోతున్నామని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క తెలిపారు. లబ్ధిదారుల ఎంపిక కోసం గ్రామ సభలు నిర్వహించామని చెప్పారు. గ్రామాల్లో పథకాల కోసం లక్షల అప్లికేషన్లు వచ్చాయన్నారు. నవరి 26 నుంచి ఇందిరమ్మ ఇండ్లు ప్రారంభిస్తామని చెప్పారు. వ్యవయసాయ యోగ్యమైన భూములకు రైతు భరోసా ఇస్తామన్నారు. రేషన్ కార్డుల విషయంలో ఎవరూ ఆందోళన చెందొద్దని చెప్పారు మంత్రి ఉత్తమ్. రేషన్ కార్డుల జారీ నిరంతర పక్రియ అని అన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికి రేషన్ కార్డులు ఇస్తామని తెలిపారు. ఒక్కో వ్యక్తికి 6 కిలోల సన్నబియ్యం పంపిణీ చేస్తామన్నారు. ఈ సందర్భంగా మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ.. రాష్ట్రంలో రేపు నాలుగు సంక్షేమ పథకాలు మండలంలోని ఒక గ్రామంలో మధ్యాహ్నం 1 గంటలకు లాంఛనంగా ప్రారంభిస్తామని తెలిపారు. రేషన్ కార్డులు, ఇండ్లు, ఆత్మీయ భరోసా, రైతు భరోసా ఇస్తామని అన్నారు. రేషన్ కార్డుల జారీ నిరంతర పక్రియ.. గతంలో దరఖాస్తు ఇచ్చినా, సర్వేలో వివరాలు ఇచ్చినా ఇప్పటి వరకు దరఖాస్తు చేసుకోక పోయినా ఇప్పుడు ప్రజాపాలన కేంద్రాల్లో ఇవ్వండని అన్నారు. బీపీఎల్ కుటుంబాలందరికి రేషన్ కార్డులు ఇవ్వాలని క్యాబినెట్ నిర్ణయించిందని పేర్కొన్నారు. గత పదేళ్ళుగా దొడ్డు బియ్యం ఇచ్చారు.. మనిషికి ఆరు కిలోల సన్న బియ్యం రేషన్ కార్డు ద్వారా అందిస్తామని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి తెలిపారు. ఇకపై బయట ఆహార పదార్థాలు కొనుక్కోవాల్సి ఉండదని అనుకుంటున్నానన్నారు. మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడుతూ.. భారతదేశంలో రికార్డు స్థాయిలో పంటలు పండించింది తెలంగాణ రైతాంగం అని అన్నారు. దేశంలోనే రూ.7525 కోట్లు రైతుల ఖాతాల్లో వేశాం.. 21వేల కోట్ల రైతు రుణమాఫీ, 3వేల కోట్ల రైతు భీమా కట్టామని తెలిపారు. రేపట్నుంచి రాహుల్ గాంధీ ఇచ్చిన వాగ్దానాన్ని రైతు భరోసా అమలు చేయబోతున్నా మని అన్నారు. వ్యవసాయం చేసే ప్రతీ ఒక్కరికీ రైతు భరోసా ఇస్తున్నాం.. 40 వేల కోట్లు ఒక్క సంవత్సరంలోనే రైతుల ఖాతాల్లో ప్రభుత్వం జమ చేసిందని మంత్రి తుమ్మల పేర్కొన్నారు. అనేక సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు, పొంగులేటి శ్రీనివాసరెడ్డి, సీఎస్ శాంతికుమారి, ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

## పండగ వాతావరణంలో పథకాల ప్రారంభం

(మొదటి పేజీ తరువాయి)

రామకృష్ణా రావు, సి.ఎం కార్యాలయ కార్యదర్శులు శేషాద్రి, చంద్ర శేఖర్ రెడ్డి, రెవెన్యూ శాఖ ముఖ్య కార్యదర్శి నవీన్ మిట్టల్, వ్యవసాయ శాఖ కార్యదర్శి రఘునందన్ రావు, గృహనిర్మాణ శాఖ కార్యదర్శి బుద్ధ ప్రకాష్ , పంచాయితీ రాజ్ శాఖ కార్యదర్శి లోకేష్ కుమార్, తదితరులు ఈ వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా సి.ఎస్ శాంతి కుమారి మాట్లాడుతూ, ప్రతి మండలంలో ఒక గ్రామాన్ని ఎంపిక చేసి ఆ గ్రామంలో ఈ నాలుగు పథకాలను అర్హులైన లబ్దిదారులందరికీ అందించాలని స్పష్టం చేశారు. రేపు, 26 వ తేదీన మధ్యాహ్నం ఒంటి గంటకు ఎంపిక చేసిన గ్రామాల్లో ప్రజా ప్రతినిధుల సమక్షంలో ఈ పథకాల పండుగను ప్రారంభించాలని తెలిపారు. నాలుగు పథకాలకు గాను రేషన్ కార్డులకు సంబంధించి తహసీల్దార్ నేతృత్వంలో ప్రత్యేక టీమ్, ఇందిరమ్మ ఇండ్లకు గాని ఎండీఓ ఆధ్వర్యంలో, రైతు భరోసాకు మండల వ్యవసాయ అధికారి, డిప్యూటీ తహసీల్దార్ లేదా రెవెన్యూ ఇన్స్పెక్టర్ టీమ్, ఇందిరమ్మ ఆత్మీయ భరోసాకు ఉపాధి హామీ పథకం ఏపీఓ టీమ్ లను ప్రత్యేకంగా ఏర్పాటు చేసుకోవాలని సి.ఎస్ సూచించారు. పథకాల ప్రారంభోత్సవ ఏర్పాట్లు ఈ రోజు సాయంత్రం నుండే మొదలు పెట్టుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమం ప్రారంభించే ప్రతీ గ్రామానికి మండల స్పెషల్ అధికారి ఇంఛార్జిగా నియమించాలన్నారు. జిల్లా కలెక్టర్లు అర్హుల జాబితాను క్షుణ్ణంగా పరిశీలించాలని చెప్పారు.

## వ్యాపారులు చేస్తున్నప్పుడు ఐటీ దాడులు సహజమే

- 18 ఏళ్ల తరువాత తమ సంస్థపై దాడులు
- దాడులపై అబద్ధపు ప్రచారాలు మాత్రం చేయకండి
- కార్యాలయాల్లో రూ.20లక్షల లోపే నగదు : దిల్‌రాజ్



**తొలి అక్షరం/హైదరాబాద్,జనవరి25:**టాలీవుడ్ ప్రముఖ నిర్మాత దిల్ రాజు నివాసంలో, ఆఫీసుల్లో నాలుగు రోజుల పాటు ఐటీ రెయిడ్స్ జరిగిన విషయం తెలిసిందే. ఈ దాడులపై నిర్మాత దిల్ రాజు శనివారం మీడియాతో మాట్లాడారు. వ్యాపారాలు చేస్తున్నప్పుడు ఐటీ రెయిడ్స్ జరగడం సాధారణమేనని వివరణ ఇచ్చారు. తనతో పాటు సినీ, వ్యాపార ప్రముఖులపైనా సోదాలు జరిగాయని దిల్ రాజు గుర్తుచేశారు. తమ సంస్థలపై 18 ఏళ్ల తర్వాత ఇప్పుడు రెయిడ్స్ జరిగాయని వివరించారు. ఆదాయపన్ను శాఖ వారు రొటీన్ గా రెయిడ్స్ జరుపుతుంటారని చెప్పారు. తమ సంస్థలకు సంబంధించిన అకౌంట్స్ బుక్స్ చూసి ఐటీ అధికారులే ఆశ్చర్యపోయారని, అకౌంట్స్ అన్నీ క్లియర్ గా ఉన్నాయని చెప్పారన్నారు. అధికారులు వచ్చినపుడు తన ఇంట్లో, ఆఫీసుల్లో మొత్తం రూ.20 లక్షల లోపు నగదు ఉందని చెప్పారు. ఐటీ దాడులు జరుగుతున్నపుడు ఇంట్లో నుంచి ఎవరినీ బయటకు వెళ్లనివ్వరని గుర్తుచేశారు. తన నివాసంపై, ఆఫీసులో జరిగిన ఐటీ దాడుల విషయంలో పుకార్లు ప్రచారం చేయొద్దని మీడియాకు దిల్ రాజు విజ్ఞప్తి చేశారు. ఐటీ దాడులతో తన తల్లికి గుండెపోటు వచ్చిందని ప్రచారం జరిగిందని మీడియాలో ప్రసారం చేశారని విమర్శించారు. తన తల్లి వయసు 81 ఏళ్లని, ఈ నెల 19న (ఐటీ సోదాలు జరుగుతున్న రోజు) ఊపిరితిత్తుల ఇన్ ఫెక్షన్ కారణంగా అస్వస్థతకు గురయ్యారని చెప్పారు. ఆసుపత్రికి వెళ్లి చికిత్స తీసుకుని ప్రస్తుతం ఇంట్లోనే విశ్రాంతి తీసుకుంటున్నారని తెలిపారు.

## కమిషన్ ముందుకు ఆఫ్కాన్స్ సంస్థ ప్రతినిధులు

- పనులు సరిచూసుకునే బాధ్యత మీపై లేదా
- టెండర్ల వ్యవహారం అసమగ్రంగా ఉంటే ప్రభుత్వాన్ని అడగరా
- పనుల అవకతవకలపై నిలదీసిన కమిషన్ ఛైర్మన్ ఘోష్

**తొలి అక్షరం/హైదరాబాద్,జనవరి25:** ప్రాజెక్టుల పనులు ప్రారంభించేముందు అన్ని అంశాలను పూర్తి స్థాయిలో సరిచూసుకోవాల్సిన బాధ్యత నిర్మాణ సంస్థలపై లేదా అని కాళేశ్వరం విచారణ కమిషన్ ఛైర్మన్ జస్టిస్ పీసీ ఘోష్ ప్రశ్నించారు. టెండర్ల వ్యవహారం అసమగ్రంగా ఉన్నప్పుడు వాటి గురించి ప్రభుత్వాన్ని అడగాలని.. ముందే జాగ్రత్తలు తీసుకొని ఉంటే నష్టం జరిగేది కాదని వ్యాఖ్యానించారు. అన్నారం బ్యారేజీని నిర్మించిన ఆఫ్కాన్స్ సంస్థ ప్రతినిధులు నాగ మల్లికార్జునరావు, శేఖర్ దాస్ ..కాళేశ్వరం కమిషన్ ఎదుట శనివారం విచారణకు హాజరయ్యారు. గతంలో వారు దాఖలు చేసిన అఫిడవిట్ల ఆధారంగా కమిషన్ వారిని ప్రశ్నించింది. పనులకు సంబంధించిన ఒప్పందాలు, అందులోని అంశాలు, పనుల ప్రారంభం, ఆలస్యానికి గల కారణాలు, తలెత్తిన సమస్యలు, తీసుకున్న చర్యలు, తదితర అంశాలపై వారిని ప్రశ్నించారు. బ్యారేజీ ప్రతిపాదిత లోకేషన్ మార్చడం, భూమి అప్పగింతలో ఆలస్యం జరగడంతోనే పనుల ప్రారంభానికి కొంత సమయం పట్టిందని ఆఫ్కాన్స్ ప్రతినిధులు వివరించారు. సైట్‌కు వెళ్లేందుకు మార్గం కూడా లేకపోవడంతో ఏడాది పాటు ప్రైవేటు వ్యక్తుల నుంచి భూములు లీజుకు తీసుకున్నట్లు తెలిపారు. ముఖ్యమైన పనులు చేసేటప్పుడు అన్ని అంశాలను పూర్తి స్థాయిలో చూసుకోవాల్సిన బాధ్యత ఉంటుందని.. కేవలం కాంట్రాక్టు, డబ్బులు వస్తున్నాయి కదా అని మాత్రమే చూసుకుంటే ఎలా అని కమిషన్ ప్రశ్నించింది. వందేళ్లు ఉండాల్సిన బ్యారేజీలో ఏడాదికే సమస్యలు ఎందుకు వచ్చాయని కమిషన్ ప్రశ్నించింది. ఈపీసీ ఒప్పందం అయి ఉంటే సర్వే సహా అన్ని అంశాలను తామే చూసుకునేవాళ్లమని ఆఫ్కాన్స్ ప్రతినిధులు చెప్పారు. ప్రొటెక్షన్ వర్క్స్ విషయమై నీటిపారుదలశాఖతో సంప్రదింపులు జరిపినట్లు సంస్థ ప్రతినిధులు తెలిపారు. ప్రకాశం బ్యారేజీ, ధవళేశ్వరం బ్యారేజీ తరహా ప్రొటెక్షన్ వర్క్స్ గురించి చర్చించినట్లు పేర్కొన్నారు. సీసీ బ్లాకులు దెబ్బతిన్న తర్వాత కన్సల్టెన్సీతో అధ్యయనం చేయించామని.. ఆ సిఫార్సులపై నీటిపారుదల శాఖ ఎలాంటి చర్యలు తీసుకోలేదని వివరించారు. అన్నారం ఆనకట్టకు ఎలాంటి పగుళ్లు రాలేదని, ఒకసారి సీపేజీ సమస్య వస్తే వెంటనే గ్రౌటింగ్ చేసి అరికట్టినట్లు ఆఫ్కాన్స్ ప్రతినిధులు కమిషన్ ముందు తెలిపారు.

## లక్ష్యం దిశగా దేశం పయనం

(మొదటి పేజీ తరువాయి)

త్యాగాలు చేసిన వారిని స్మరించుకోవాల్సిన తరుణమిదని అన్నారు.. ఈ ఏడాది బిర్సా ముండా 150వ జయంతిని జరుపుకొన్నాం. వెలుగులోకి రాని మరికొందరు ధైర్యవంతులను స్మరించుకోవాలి. మారుతున్న కాలానికి అనుగుణంగా చట్టాలు మార్చుకున్నాం. ఈ ఏడాది కొత్త చట్టాలు రూపొందించి అమల్లోకి తెచ్చాం‘ అని రాష్ట్రపతి తెలిపారు.ఎన్నో ఏళ్ల పోరాటం తర్వాత 1947 ఆగస్టు 14వ తేదీ అర్ధరాత్రి మనకు స్వాతంత్ర్యం వచ్చినప్పటికీ, 1950 జనవరి 26న భారతదేశానికి సంపూర్ణ స్వాతంత్ర్యం వచ్చింది. మనం ఈరోజు స్వేచ్ఛగా బతుకుతున్నా మంటే స్వాతంత్ర్యం కోసం పోరాడిన యోధుల చలవే. అయితే ఈ విషయం గురించి చాలా మందికి తెలియకపోవడం విచారకరం. అలాగే 1950 జనవరి 26 నుంచి రాజ్యాంగం అమల్లోకి వచ్చింది... కాబట్టి ప్రతి ఏటా ఇదే రోజున రిపబ్లిక్ డే జరుపుకుంటున్నామని భావిస్తారు. ఇందులో కాస్త నిజం లేకపోలేదు. అయితే దీని వెనుక బలమైన కారణం ఉంది. వాస్తవానికి భారత రాజ్యాంగాన్ని 1949 నవంబరు 26నే ఆమోదించారు. దీనిని అమలు చేసే తేదీకి ఒక ప్రాముఖ్యత ఉండాలనే ఉద్దేశంతో రెండు నెలలు వేచి ఉన్నారు. లాహోర్ వేదికగా 1930 జనవరి 26న కాంగ్రెస్ పార్టీ జాతీయ సమావేశంలో తొలిసారిగా సంపూర్ణ స్వరాజ్యం తీర్మానం చేశారు. నెహ్రూ సారథ్యంలో రావీ నది ఒడ్డున త్రివర్ణ పతాకం ఎగురవేసి భారతీయుల స్వాతంత్ర సంకల్పాన్ని బ్రిటిషర్లకు గట్టిగా వినిపించారు. అప్పటి దాకా కేవలం రాజకీయ, ఆధ్యాత్మిక స్వాతంత్రం వస్తే చాలు, సంపూర్ణ అధికారం బ్రిటిష్ వారి చేతుల్లోనే ఉండి, దేశం సామంత రాజ్యంగా మిగిలిపోయినా ఫర్వాలేదనుకునేలా ఉన్న రాజకీయ నేతల వైఖరిని జలియన్‌వాలాబాగ్ ఉదంతం ఒక్కసారిగా కళ్లు తెరిపించింది. ఆ÷ాడు సుభాష్ చంద్రబోస్, జవహర్‌లాల్ నెహ్రూ లాంటి నేతలు కాంగ్రెస్ పార్టీలో వేడి పుట్టించి పూర్ణ స్వరాజ్య తీర్మానం ప్రకటన చేయించడంలో సఫలమయ్యారు. ఆ రోజునే స్వాతంత్ర దినోత్సవంగా పరిగణించాల్సిందని కాంగ్రెస్ పార్టీ కూడా దేశ ప్రజలకు పిలుపు ఇచ్చింది. జనవరి 26, 1950 నుంచి బ్రిటీష్ కాలం నాటి భారత ప్రభుత్వ చట్టం -1935 రద్దయ్యింది. భారతదేశం సర్వసత్తాక, సామ్యవాద, లౌకిక, ప్రజాస్వామ్య, గణతంత్ర రాజ్యంగా అవతరించింది. దేశానికి రాజ్యాంగం ఉండాలని భావించిన నాటి దార్శనికులు, మేధావులు రాజ్యాంగ పరిషత్‌ను ఏర్పాటు చేశారు. దీనికి అధ్యక్షుడిగా డాక్టర్ బాబూ రాజేంద్రప్రసాద్‌ను ఎన్నుకోగా, రాజ్యాంగ రచనా ముసాయిదా కమిటీ ఛైర్మన్‌గా డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్‌ను నియమించారు. ÷ాజ్యాంగ రచనకు ఎంతోమంది మేధావులు వివిధ దేశాల రాజ్యాంగాలను పరిశీలించి, అధ్యయనం చేసి ప్రజాస్వామ్య విధానంలో రూపొందించారు. అనేక సవరణల అనంతరం, 1949 నవంబర్ 26న దీనిని రాజ్యాంగ పరిషత్ ఆమోదించింది. భారత రాజ్యాంగాన్ని రూపొందించేందుకు రెండు సం.ల, 11 నెలల, 18 రోజుల కాలం పట్టింది. రాజ్యాంగ రచనకు మొత్తం రూ.64 లక్షలు ఖర్చయ్యింది. తొలి గణతంత్ర దినోత్సవం నాటికి డాక్టర్ రాజేంద్ర ప్రసాద్ భారత రాష్ట్రపతిగా ఉన్నారు. రాజ్యాంగం అమలైన తర్వాత ఆయన ప్రస్తుత పార్లమెంట్ దర్బార్ హాల్‌లో రాష్ట్రపతిగా ప్రమాణం చేశారు. ఐదు మైళ్ల పొడవున సాగిన పరేడ్ తర్వాత, ఆయన ఇర్విన్ స్టేడియంలో జాతీయ జెండాను ఎగురవేశారు. అప్పటినుంచి ప్రపంచ దేశాల కూటమిలో సంపూర్ణ స్వతంత్ర దేశంగా భారత్ చేరింది.

## కేంద్రం నిధులిస్తోంది.. మోడీ ఫోటో పెట్టాల్సిందే

(మొదటి పేజీ తరువాయి)



ఇందిరమ్మ పేరు పెడితే కేంద్ర ప్రభుత్వం ఒక్క ఇల్లు కూడా ఇవ్వదని ఆయన స్పష్టం చేశారు. ప్రధానమంత్రి ఆవాస్ యోజన పేరు పెడితేనే నిధులు ఇస్తామన్నారు. కాంగ్రెస్ ఫొటోలు పెడితే రేషన్ కార్డులు ఇవ్వబోమన్నారు. తామే ముద్రించి ప్రజలకు రేషన్ కార్డులు ఇస్తామని పేర్కొన్నారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో పాటు మాజీ సీఎం కేసీఆర్ మీద ఆయన విమర్శలు గుప్పించారు. కొత్త రేషన్ కార్డులపై సీఎం రేవంత్ రెడ్డితో పాటు ప్రధాని మోదీ ఫొటో ముద్రించాల్సిందేనని అన్నారు. రేషన్ కార్డులపై ప్రధాని ఫొటో పెట్టకపోతే ఉచిత బియ్యం ఎందుకివ్వాలని ప్రశ్నించారు. ప్రధాని ఫొటో పెట్టకపోతే పేదలకు కేంద్రమే నేరుగా ఉచిత బియ్యం అందించే అంశంపై ఆలోచన చేస్తామన్నారు. కరీంనగర్ మేయర్ సునీల్ రావు భాజపాలో చేరిన అనంతరం బండి సంజయ్ మాట్లాడారు. ‘ఎప్పుడు ఎన్నికలు జరిగినా కరీంనగర్ కార్పొరేషన్ భాజపాదని అన్నారు. కేంద్రం నుంచి నిధులు తెచ్చినా గత పదేళ్లలో ఏనాడూ భారాస నేతలు నన్ను పిలవలేదు. స్మార్ట్ సిటీ ప్రాజెక్టుకు నేను నిధులు తీసుకొస్తే.. వాళ్లు పనులు ప్రారంభించారు. స్మార్ట్ సిటీ ప్రాజెక్టు నిధులను దారిమళ్లిస్తే.. కొట్లాడి మరీ అడ్డుకున్నానని అన్నారు. కరీంనగర్ కోసం ఎంత కష్టపడినప్పటికీ నన్ను ఏనాడూ ప్రభుత్వ కార్యక్రమాలకు పిలవకుండా దూరంపెట్టారు. మోదీ ప్రభుత్వం అందించిన నిధులతోనే కరీంనగర్‌లో అభివృద్ధి జరిగిందని ప్రజలకు అర్థమైంది. భారాస పాలనలో అవినీతి, అక్రమాలకు అంతులేకుండా పోయింది. మాజీ సీఎం కేసీఆర్ అడుగుజాడల్లోనే కాంగ్రెస్ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నడుస్తున్నారు‘ అని బండి సంజయ్ దుయ్యబట్టారు. రేవంత్‌కు గురువు కేసీఆరేనని బండి సంజయ్ అన్నారు. ’రేవంత్‌కు కేసీఆరే గురువు. కేసీఆర్ ఏం చేశారో.. రేవంత్ అదే చేస్తున్నారు. రేవంత్ పనిలో కొత్తదనం ఏమీ లేదు. ఫోన్ ట్యాపింగ్ కేసు ఏమైంది? కాళేశ్వరం అవినీతి ఎక్కడకు పోయింది? కేసీఆర్‌ను జైల్లో ఎందుకు వేయడం లేదు? రేపే అరెస్ట్ అని ఇంకా ఎన్ని రోజులు అంటారు? ఫార్ములా కారు రేసు కేసులో కేటీఆర్‌ను ఎందుకు అరెస్ట్ చేయడం లేదు? గ్రీన్ కో కంపెనీ నుంచి కాంగ్రెస్‌కు డబ్బులు ముట్టాయ్. దావోస్‌కు రెండుసార్లు పోయినా.. పెటుబడులపై స్పష్టత లేదు. శ్వేత పత్రం విడుదల చేయాలి’ అని బండి సంజయ్ డిమాండ్ చేశారు.

## ఓటర్ల దినోత్సవం సందర్భంగా విద్యార్థులతో ర్యాలీ

**- తహసీల్దార్ చంద్ర రాజేశ్వర్ రావు, ఎంపీడీఓ వివేక్ రామ్**




**తొలి అక్షరం/దంతాలపల్లి జనవరి 25:** మహబూబాబాద్ జిల్లా దంతాలపల్లి మండల కేంద్రంలో జెడ్పి హెచ్ ఎస్ పాఠశాలలో 15 వ జాతీయ ఓటర్ల దినోత్సవంను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల విద్యార్థులచే ర్యాలీ నిర్వహించి ప్రజలకు ఓటు హక్కుకై అవగాహన కల్పించారు. 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరు ఓటు హక్కు దరఖాస్తు చేసుకోవాలని అన్నారు. రాజ్యాంగం మనకు కల్పించినా ఓటు హక్కును అందరు వినియోగించుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల గర్ధావారి నజుముద్దీన్, ఎంపీవో అప్సర్ పాషా, తహసీల్దార్ కార్యాలయం సిబ్బంది, మండల పరిషత్ కార్యాలయం సిబ్బంది, పాఠశాల ఉపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు.

## ప్రతిజ్ఞ చేయిస్తున్న తహశీల్దార్ నాగరాజు

**- ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు వజ్రాయుధం: తహశీల్దార్ నాగరాజు**





**తొలి అక్షరం/నర్సింహులపేట, జనవరి 25:** ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు వజ్రాయుధమని నర్సింహులపేట మండల తహశీల్దార్ నాగరాజు అన్నారు. శనివారం జాతీయ ఓటర్ల దినోత్సవం సందర్భంగా మండల కేంద్రంలో విద్యార్థులచే ర్యాలీ నిర్వహించి అంబేద్కర్ విగ్రహం వద్ద ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఓటు హక్కు ప్రాముఖ్యతపై అవగాహన కల్పించి 18 సంవత్సరాల నిండిన యువతను ఓటర్లుగా నమోదు చేసుకోవాలని కోరారు. కేంద్ర ప్రభుత్వం ఎన్నికల సంఘాన్ని అమల్లోకి తీసుకువచ్చిన వచ్చిన సందర్భంగా ఒక ప్రత్యేక దినోత్సవంగా నిర్వహించుకోవాలని నిర్ణయించడం పట్ల ప్రతి ఏటా జనవరి 25న జాతీయ ఓటర్ల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించుకుంటున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారి రామ్మోహన్ రావు, నాయబ్ తహశీల్దార్ సంజీవ, మండల పంచాయతీ అధికారి కిన్నెర యాకయ్య, రెవిన్యూ ఇన్స్పెక్టర్ అకిల్, పంచాయతీ కార్యదర్శులు వెంకటేశ్వర్లు, సాత్విక్, భాస్కర్ ముఖేష్, శివ ప్రసాద్, అంగన్వాడీలు, విద్యార్థులు తదితరులు ఉన్నారు.

## దక్షిణ భారత సైన్స్ పేర్లో చికోడు పాఠశాలకు నాల్గవ స్థానం

**తొలి అక్షరం/పాపన్నపేట, జనవరి 26:** దక్షిణ భారత స్థాయిలో పాండిచ్చేరిలో ఈనెల 25న నిర్వహించిన సైన్స్ పేర్ లో మెదక్ జిల్లా పాపన్నపేట మండల పరిధిలోని చీకోడ్ లింగయ్య పల్లి ఉన్నత పాఠశాల నాలుగో స్థానంలో నిలిచినట్టు గైడ్ టీచర్ కిషన్ ప్రసాద్ వెల్లడించారు. జనవరి మొదటి వారంలో జగిత్యాలలో నిర్వహించిన రాష్ట్రస్థాయి పోటీలలో విద్యార్థి శివ చైతన్య మొదటి స్థానంలో నిలిచి దక్షిణ భారత స్థాయికి ఎంపికయ్యాడు. కాగా పాండిచ్చేరిలో శనివారం నిర్వహించిన పోటీలలో తమ విద్యార్థి నాలుగో స్థానం దక్కించుకున్నట్లు గైడ్ టీచర్ వెల్లడించారు.




# విద్యార్థులే దేశభవిష్యత్‌కి నిజమైన వాస్తుశిల్పులు

- సమాజానికి దోహదపడే ప్రతి విద్యార్థి దేశ ప్రగతి పోరాటంలో సైనికుడే
- బాల్యం చాలా అమూల్యమైనదని
- సమాజం నీకేమిచ్చిందని కాదు సమాజానికి నువ్వేం చేశావనేది ముఖ్యం
- వర్ధన్నపేట ఎమ్మెల్యే కెఆర్ నాగరాజు, వరంగల్ వెస్ట్ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి
- ఘనంగా ఏకశిల విద్యాసంస్థల వార్షికోత్సవ వేడుకలు
- విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తుకై ఏకశిల విద్యాసంస్థలు ఎల్లప్పుడు ముందుంటాయి
- విద్యార్థుల తల్లిదండ్రుల కలలకు ఆశయాలకు మా విద్యాసంస్థలు నిలయాలు
- ఏకశిల విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ తిరుపతి రెడ్డి




వర్ధన్నపేట ఎమ్మెల్యే కెఆర్ నాగరాజు







ఏకశిల విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ తిరుపతి రెడ్డి




వరంగల్ వెస్ట్ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి

**తొలి అక్షరం/ఉమ్మడి రాష్ట్ర బ్యూరో తొర్రూరు ప్రతినిధి (సాంబ), జనవరి 25:** విద్యార్థులే దేశభవిష్యత్ కి నిజమైన వాస్తుశిల్పులు అని వర్ధన్నపేట ఎమ్మెల్యే కెఆర్ నాగరాజు వరంగల్ వెస్ట్ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి లు అన్నారు. ఏకశిల ఈ టెక్నో స్కూల్ పున్నేలు, ఐనవోలు నందు విద్యాసంస్థల వార్షికోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా వర్ధన్నపేట ఎమ్మెల్యే కెఆర్ నాగరాజు వరంగల్ వెస్ట్ ఎమ్మెల్యే



నాయిని రాజేందర్ రెడ్డిలు హాజరయ్యారు. ఈ కార్యక్రమానికి ఏకశిల విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ తిరుపతి రెడ్డి అధ్యక్షత నిర్వహించారు. ఈ సంద్భంగా వర్ధన్నపేట ఎమ్మెల్యే కెఆర్ నాగరాజు, మాట్లాడుతూ....నేటి విద్యార్థులే రేపటి నాయకులు, విద్యావేత్తలు, శాస్త్రవేత్తలు ఆవిష్కర్తలు అని పేర్కొన్నారు. మన దేశ భవిష్యత్తుకు రూపశిల్పులుగా విద్యార్థుల పాత్ర బలమైనదని తెలిపారు. క్రమశిక్షయుత జీవితమే ఉజ్వల భవిష్యత్తుకు నాంది అని అన్నారు. సాంకేతికత సైన్స్‌లో ఆవిష్కరణల నుండి సామాజిక పురోగతి వరకు విద్యార్థులదే ఘనమైన పాత్ర అని అన్నారు. కష్టపడి మీరు అనుకున్న లక్ష్యాన్ని చేరుకోవడమే గెలుపు కాదని ఆ గెలుపు ఓ నలుగురికి ఉపయోగపడినప్పుడు అదే అసలైన విజయం అని తెలిపారు. ఎంత ఎత్తుకు ఎదిగిన ఒదిగి ఉండాలనే లక్షణం ప్రతి ఒక్కరు అలవర్చుకోవాలన్నారు. అనంతరం గౌరవ అతిథులు ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి



మాట్లాడుతూ.....విద్యార్థి జ్ఞానం పట్ల ఎంతైతే నిబద్ధతతో ఉంటారో దేశ భవిష్యత్తు పట్ల అంతే నిబద్ధతతో ఉండాలని హితవు పలికారు. బాల్యం చాలా అమూల్యమైనదని మంచి అలవాట్లు, సత్ప్రవర్తన కలిగి భారత పౌరుడిగా దేశానికి సేవ చేసే దిశగా అడుగులు వేయాలని హితవు పలికారు. ఏదైనా సాధించాలని సంకల్పం ఉన్న వారు మొదట తమ బలహీనతలపై యుద్ధం ప్రకటించినప్పుడే విజయం తమ వాకిట్లో ఉంటుందని పునరుద్ఘాటించారు. సమాజం నీకేమిచ్చిందని కాదు సమాజానికి నువ్వేం చేసావని ఆలోచన దృక్పథం పెంపొందించుకోవాలన్నారు. ఏదైనా లక్ష్యాన్ని చేరుకోవాలని మొదలుపెట్టినప్పుడు ఎంతైతే పట్టుదలతో ఉంటామో ఆ పట్టుదల అనేది లక్ష్యం చేరేవరకు అంతే ఉండాలన్నారు. కాని లక్ష సాధనలో అలసత్వం పనికిరాదని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏకశిల విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ తిరుపతి రెడ్డి మాట్లాడుతూ...మా ఏకశిల విద్యాసంస్థలు విద్యార్థుల తల్లిదండ్రుల కలలకు, అవకాశాలకు, ఆశలకు, ఆశయాలకు నిలయాలని తెలిపారు. నిత్య నూతన ఒరవడితో మంచి ఫలితాలతో, ఒక ప్రత్యేక శైలితో ముందుకు వెళ్తున్నాయని తెలిపారు. ప్రతి విద్యార్థి తాను జీవితంలో స్థిరపడడానికి కావలసిన వనరులు తమ ముందు ఎన్నో రకాలుగా ఉంటాయని కానీ వాటిని గుర్తించి సద్వినియోగం చేసుకొని సూచించారు. ఆ దిశగా పయనించినప్పుడే గెలుపు బావుట ఎగరేస్తారని అన్నారు. మీ లక్ష్య సాధనలో మీ తల్లిదండ్రు లు మీపై పెట్టుకున్నకలలను నెరవెర్చుటలో మీ ఉజ్వల భవిష్యత్తుకై ఏకశిల విద్యాసంస్థలు ఎల్లప్పుడు ముందుంటాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏకశిల విద్యాసంస్థల డైరెక్టర్ బేతి కొండల్ రెడ్డి, ఎథికల్ కెరీర్ గైడెన్స్ ఛైర్మన్ జి.శివప్రసాద్, తేజ ఇంటర్నేషనల్ స్కూల్ డైరెక్టర్ వి.వి రమణ రెడ్డి, ప్రిన్సిపాల్ ఎండి.బాబా, వైస్ ప్రిన్సిపాల్ కే.రవికిరణ్, కే.బిక్షపతి, టీ. దీపక్, ఏ. లవకుమార్, వి.మణి కుమార్, అకాడమిక్ ఇన్చార్జి కే.శ్రీనివాస్, ఉపాధ్యాయని, ఉపాధ్యాయులు, విధ్యార్థులువారితల్లిదండ్రులు పాల్గొన్నారు.




# 24 గంటలు కాకముందే కొత్త వాటర్ ప్లాంట్‌లో కాలం చెల్లిన లిక్విడ్..

- ఓపెన్ చేసిన మరునాడే బయటపడిన వైనం..
- అయ్యగారి పల్లి గ్రామస్తులు భయభ్రాంతులకు గురవుతున్నారు
- ప్రారంభించిన ఎమ్మెల్యే డాక్టర్ మురళి నాయక్




**తొలి అక్షరం/ఇనుగుర్తి జనవరి 25:** ప్రజలకు ఆరోగ్యకరమైన జీవితాన్ని అందించాలనే ఉద్దేశంతో దాతలు ముందుకు వచ్చి మహబూబాబాద్ జిల్లా అయ్యగారి పల్లిలో వాటర్ ప్లాంట్ ఏర్పాటుకు సహాయం అందించారు. ఈనెల 24న మహబూబాబాద్ ఎమ్మెల్యే డా. భూక్య మురళి నాయక్ చేతుల మీదుగా అట్టహాసంగా ప్రారంభింపజేశారు. ఊరంతా ఆ శుద్ధి చేసిన మంచినీటిని







పట్టుకెళ్ళింది. కానీ అందులో ఎక్స్ పై డేట్ 2024 ఆగస్టు వరకు ఉన్న లిక్విడ్ ను వాడిన సంగతి ఎవరు పసి కట్టలేదు. అదృష్టం బాగుండి ప్రజలకు ఆ నీరుకు సంబంధించిన సింటమ్స్ ఇంకా బయటికి రాలేదు.. కాలం చెల్లిన లిక్విడ్ డేటును ఎవరు గమనించకపోవడం, నిర్వాహకుల నిర్లక్ష్య వైఖరి ప్రారంభించిన మరునాడే( శనివారం) బయటపడింది. దీంతో అయ్యగారి పల్లి గ్రామస్తులు భయభ్రాంతులకు గురవుతున్నారు. ఏమవుతుందోనని ఆందోళన చెందుతున్నారు. వాటర్ ప్లాంట్ ప్రారంభించిన ఎమ్మెల్యే నాయక్ నిజానికి స్వయానా ప్రముఖ వైద్యులు. ఆయన ప్రారంభించి 24 గంటలు గడవకముందే ఈ ఘటన బయటపడటం పట్ల గ్రామస్తులు నిర్వాహకుల తీరు పట్ల అసహనం వ్యక్తం చేస్తున్నారు. ఇక రానున్న రోజుల్లో ఈ వాటర్ ప్లాంట్ నీరు తాగితే ఉన్న ఆరోగ్యం కాస్త దెబ్బతింటుందేమోనని గ్రామ ప్రజలు భయపడుతున్నారు.



# బయ్యారంలో ప్రజా ప్రెస్ క్లబ్ నూతన కమిటీ ఎన్నిక

**● ప్రజల సమస్యలన్నింటినీ ప్రభుత్వ అధికారుల దృష్టికి తీసుకుపోవడమే నా లక్ష్యం ప్రజా ప్రెస్ క్లబ్ ఉపాధ్యక్షుడు మట్ల, కిషోర్**



**తొలిఅక్షరం/బయ్యారం, జనవరి 25:** మహబూబాబాద్ జిల్లా, బయ్యారం మండల కేంద్రంలోని స్థానిక శ్రీ శ్రీ కోదండ రామచంద్రస్వామి ఫంక్షన్ హాల్లో ఈ రోజు ప్రజా ప్రెస్ సభ్యుల ఆధ్వర్యంలో నూతన అధ్యక్ష కార్యా వర్గాన్ని ఎన్నుకోవడం జరిగింది. ఈ కార్యవర్గ సమావేశంలో అధ్యక్షుడిగా కొమిరె, జనార్దన్ ఉపాధ్యక్షుడిగా , మట్ల కిషోర్ ప్రధాన కార్యదర్శిగా, మాలోత్ సురేష్ ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అనంతరం ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి అధ్యక్ష ఉపాధ్యక్షుడు కార్యదర్శులు మాట్లాడుతూ, నేడు సమాజంలో జర్నలిస్టుల పాత్ర అత్యంత కీలకమైందని జర్నలిస్టులు ప్రభుత్వానికి ప్రజలకు మధ్య వారదలుగా నిలిచి ప్రజా సమస్యలను ప్రభుత్వాన్ని దృష్టికి తీసుకెళ్తూ, ప్రభుత్వ ప్రజల మన్ననలు పొందుతూ ముందుకు సాగుతున్నారు. అలాంటి వారిపై నేటి సమాజంలో రకరకాల దాడులు సమస్యలు ఉత్పన్నమవుతున్నాయి అలాంటి వారి పక్షాన నిలబడి జర్నలిస్టుల సమస్యలపై సమస్యల పరిష్కార దిశగా నిరంతరం పోరాటం చేస్తామని వారన్నారు. ఈ కమిటీలో గౌరవ సలహాదారులుగా కేదాస్ సుధాకర్ చాపల కృష్ణారెడ్డి, సహాయ సహాయ కార్యదర్శిలుగా చిలకమర్రి గురు ప్రసాద్, పల్లెపంగు ఉపేందర్ అట్టూరి సంజయ్, ట్రెజరీలుగా పగడాల రామారావు, శెట్టి తామస్, ఓరుగంటి శ్రీకాంత్, కమిటీ సభ్యులుగా మందుల గణేష్, రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు

# పలు అభివృద్ధి కార్యక్రమాలకు ఎమ్మెల్యే వీర్ల పల్లి శంకర్ శంకుస్థాపనలు



**తొలి అక్షరం/కేశంపేట్, జనవరి25:** రంగారెడ్డి జిల్లా,షాద్ నగర్ నియోజకవర్గంలోని కేశంపేట్ మండలం లోని బైరా?న్ పల్లి, కొత్తపేట, నిర్ధవెల్లి, తొమ్మిదిరేకుల,సుందరపూర్ గ్రామాల్లో సుమారు 88.00 లక్షల నిధులతో పలు అభివృద్ధి కార్యక్రమాలకు షాద్ నగర్ ఎమ్మెల్యే, ప్రభుత్వ రంగ సంస్థల కమిటీ చైర్మన్ వీర్లపల్లి శంకర్ శంకుస్థాపనలు చేశారు. మొదట భైరా?న్ పల్లి గ్రామంలో ఎంజైరేగ్స్ నిధులు 12.00 లక్షల తో నిర్మించే అంగన్వాడి భవన నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. ఆతర్వాత కొత్తపేట గ్రామంలో ప్రభుత్వ ఉన్నత పాఠశాల లో 39.00 లక్షల ఎస్ ఎస్ ఏ నిధులతో నిర్మించే అదనపు తరగతుల నిర్మాణానికి భూమి పూజ, హైమాస్ట్ లైట్ ప్రారంభం ,అంబేద్కర్ యువజన భవనం , ఎస్సీ కమ్యూనిటీ హాల్ మైనర్ రిపేర్ పనులు చేసినందున పునఃప్రారంభం చేశారు. నిర్ధవెల్లి గ్రామం లో 10.00 ఎస్ డి ఆఫ్ నిధులతో నిర్మించే డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ యువజన భవన నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. తొమ్మిది రేకుల గ్రామంలో 10.00 లక్షల ఎస్ డి ఆఫ్ నిధులతో నిర్మించే ముదిరాజ్ సంఘ భవన నిర్మాణం మరియు తొమ్మిది రేకుల నుండి కాకునూరు వరకు బీటీ రోడ్డు కు భూమి పూజ చేశారు. సుందరాపూర్ గ్రామంలో 20.00 లక్షల ఎంజైరేగ్స్ నిధులతో నిర్మించే నూతన గ్రామపంచాయతీ భవనం నిర్మాణానికి భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ మాట్లాడుతూ..ప్రజా ప్రభుత్వంలో అభివృద్ధి, సంక్షేమమే లక్ష్యంగా ప్రభుత్వం ముందు వెళు _ందని అన్నారు. మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గూడ వీరేశం, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు జగదీశ్వర్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ భాస్కర్ గౌడ్, కరుణాకర్, అందే మోహన్, కేశంపేట్ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు రమేష్, శ్రవణ్ రెడ్డి, శ్రీధర్ రెడ్డి, బిసా కరుణా కర్ రెడ్డి, రావుల పెంటయ్య, గిరి యాదవ్, పల్లె ఆనంద్, సురేష్ రెడ్డి, రూప్ల నాయక్, తైదా పర్వతా లు, కోడూరు రాములు, గ్యారా సురేష్,నరసింహులు, కిషన్ నాయక్, శ్రీనాథ్ వెంకటే, వెంకటేష్, దర్శన్, మల్లేష్ యాదవ్, భీమయ్య, నగేష్, కృష్ణ యాదవ్, కర్ణకోట శ్రీనివాస్, ముత్యాల్ రెడ్డి, చంద్రయ్య, చంద్రా రెడ్డి, పవన్ కుమార్ రెడ్డి, రాజు, శ్రీనివాసులు వివిధ గ్రామాల చెందిన నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# పార్టీలకు అతీతంగా పని చేసి పట్టణాన్ని అభివృద్ధి చేద్దాం: షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్




**తొలి అక్షరం/షాద్ నగర్, జనవరి25:** రంగారెడ్డి జిల్లా,షాద్ నగర్ పురపాలక సంఘం పాలకవర్గం పదవి కాలం ముగింపు సందర్భంగా గౌరవ షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ఆధ్వర్యంలో కౌన్సిలర్ లకు ఆత్మీయ సన్మాన కార్యక్రమం నిర్వహించబడింది. ఇట్టి సమావేశంలో ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ కౌన్సిలర్లు అందరిని పూలమాలలతో, శాలువాలతో, జ్ఞాపికలతో సత్కరించారు. కౌన్సిల్ సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ...పార్టీలకతీతంగా అందరం పనిచేసి త్వరితగతిన షాద్ నగర్ పట్టణాన్ని పూర్తిస్థాయిలో అభివృద్ధి చేసుకుందామని పేర్కొన్నారు. పదవులు ఉన్నా లేకపోయినా ప్రజలతో మమేకం కావాలి. రాజకీయాలకు లాస్ట్ డేట్ లేదని పేర్కొన్నారు. పట్టణంలో ప్రస్తుతం పలు దశల్లో పురోగతిలో ఉన్న పనులను ఎట్టి పరిస్థితుల్లో పూర్తి చేస్తామని ఎమ్మెల్యే తెలిపారు. వార్డుల వారీగా అందరూ కౌన్సిలర్ లకు వారి వార్డుల్లో ఉన్న పెండింగ్ సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అందుబాటులో ఉన్న నిధుల నుంచి అన్ని వార్డులకు నిధులు కేటాయిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కమిషనర్ వెంకన్న ,మున్సిపల్ చైర్మన్ నరేందర్, వార్డుల కౌన్సిలర్లు, మున్సిపల్ కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# విద్యార్థులకు మెటీరియల్ పిడిఎస్ఎస్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో పంపిణీ..

**● హెూప్ ఐలాండ్ ద్విపాన్ని పర్యటక ప్రాంతంగా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు చేయాలి... ● బనిశెట్టి విజయ వెంకటేశ్..**

**● మన్యంలో మహా ఘనుడు ప్రోగ్రాం ద్వారా సేవా కార్యక్రమం**

**● పరిశుభ్రత విద్య అవగాహన కల్పించడం**





**తొలి అక్షరం/కేసముద్రం జనవరి 24:** మహబూబాద్ జిల్లా కేసముద్రం మండలానికి చెందిన పి డి ఎస్ ఎస్ స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో ,ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రంలోని కాకినాడ జిల్లా ,సముద్రం మధ్యలో ఉన్న (ద్వీపం )హెూప్ ఐలాండ్ నిరుపేద ప్రజలకు టీ షర్ట్స్ చీరలు బట్టలు ఈనెల 21వ తారీకు మంగళవారం పడవలో అక్కడికి చేరుకొని పంపిణీ చేసి ఒక దినమంతా వారి మధ్యలో గడుపుతూ వారి కష్ట నష్టాలలో వివరాలు అడిగి తెలుసుకోవడం జరిగిందని పిడిఎస్ఎస్ స్వచ్ఛంద సేవా సంస్థ అధ్యక్ష కార్యదర్శులు బనిశెట్టి వెంకటేష్ విజయాలు తెలిపారు ఈ కార్యక్రమాన్ని మన్యంలో మహా ఘనుడు ప్రోగ్రాం ద్వారా,పెద్దాడ యోహాను, గారి అధ్యక్షతన జరిగిందని బనిశెట్టి వెంకటేష్ విజయ లు మాట్లాడుతూ, కాకినాడ ఓడరేవు షిప్ట్ యార్డ్ నుండి 15 కిలోమీటర్ల సముద్రం లోపట హెూప్ ఐలాండ్ దీవి (ద్వీపం) ఉందని అక్కడ నిరుపేద ప్రజలు 70 నుండి 100 కుటుంబాల వరకు జీవిస్తున్నారని వారికి కనీస అవసరాలు లేకపోవడం చాలా బాధ కలిగించిందని వారు తెలిపారు కేవలం సముద్రపు చేపల మీద ఆధారపడి వారి జీవనం సాగిస్తూ తరతరాల నుండి అక్కడే బ్రతుకుతున్నారని వారు తెలిపారని చెప్పారు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు తప్పకుండా ఆ ద్వీపాన్ని పర్యాటక ప్రాంతంగా మార్చి అక్కడి ప్రజలకు జీవనోపాధి కల్పించాలని విద్య వైద్యం కరెంటు అందించాలని తెలుపుతూ విద్య పరిశుభ్రత గురించి వారిని అవగాహన కల్పించామని తెలుపుతూ దేవుని దయ ప్రజల దీవెనలు ఉంటే ప్రపంచ వ్యాప్తంగా మా ఈ సేవా కార్యక్రమం చేస్తామని మమ్మల్ని దీవించవలసిందిగా దేవుణ్ణి ప్రజలను కోరుతున్నామని తెలిపారు. పెద్దడ యోహన్ గారు మాట్లాడు తూ మన్యంలో మహా ఘనుడు ప్రోగ్రాం అటవీ ప్రాంత ప్రజలను సామాజికంగా అభివృద్ధిలోకి తీసుకురావాలని చీకట్లో ఉన్న వారిని వెలుగులోకి నడిపించ డమే మా దేయమని మాకు అందినంత సహాయం అందిస్తామని తెలుపుతూ బనిశెట్టి వెంకటేష్ విజయాలు సేవ కార్యక్రమాలు ప్రపంచమంత విస్తరించాలని వారు అన్నారు.బి సి ఓ జి సి అధ్యక్షులు పసునూరి జాకబ్, శామ్యూల్ కింగ్, అరవింద్ ,రాజు, బాల యేసు, బండి రాజు, ఇస్సాకు, సీమోను, రవి సార్ తిమోతి, రూబెన్, ప్రవీణ్, జోసెఫ్, మనోజ్ జాషువా దివ్య జాన్, దేబోరా, జయశ్రీ, శ్యామల, తదితరులు ఈ కార్యక్రమంలో దాదాపు 70 మంది వరకు పాల్గొన్నట్టు వారి తెలిపారు

# కోర్టు ప్రాంగణంలో క్రీడల జోరు

**● హుషారుగా పాల్గొన్న పోలీసుల జట్లు న్యాయవాదుల జట్లు**

**● షటిల్ గేమ్ డబుల్స్‌లో విజేతలు పోలీసులు**

**● రన్నర్ ఆఫ్‌గా నిలిచిన న్యాయవాదులు**



**తొలి అక్షరం/షాద్ నగర్, జనవరి25:** గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని షాద్నగర్ పట్టణ కోర్టు ప్రాంగణంలో క్రీడలు ఊపందుకున్నాయి. క్రీడాకారులు ఒకవైపు పోలీసులు మరొకవైపు న్యాయవాదులు ఉత్సాహంగా పాల్గొని క్రీడలో సత్తా చాటుతున్నారు. షాద్నగర్ బార్ అసోసియేషన్ తరపున నిర్వహిస్తున్న ఈ క్రీడల్లో ఈరోజు బ్యాడ్మింటన్ డబుల్స్ నిర్వహించగా అందులో పోలీసులు న్యాయవాదులు ఫైనల్ మ్యాచ్లో తడపడగా విజయం పోలీసులను వరించింది. పోలీసుల తరఫున షాద్నగర్ పోలీస్ స్టేషన్ కు సంబంధించిన బి సురేష్, చౌదరి గూడెం పోలీస్ స్టేషన్ కు సంబంధించిన పి శ్రీశైలం తమ అద్భుత ప్రతిభ కనబరిచి మొదటి స్థానంలో నిలువగా రెండవ స్థానంలో న్యాయవాదులైన రేవల్లి విజయకుమార్ గౌడ్, నందిగామ అంజయ్య యాదవ్లు ద్వితీయ స్థానంలో నిలిచారు. బ్యాడ్మింటన్స్ సింగిల్స్ లో న్యాయవాది నందిగామ అంజయ్య యాదవ్ మొదటి స్థానంలో నిలువగా, రేవల్లి విజయ్ కుమార్ గౌడ్ ద్వితీయ స్థానంలో నిలిచారు. అలాగే ఇండోర్ గేమ్స్ కు పెట్టిన పేరైన క్యారమ్స్ లో డబుల్స్ విజేతలుగా న్యాయవాదులు రేవల్లి విజయకుమార్ గౌడ్, రహిమొద్దీన్ లు నిలువగా, ద్వితీయ స్థానంలో న్యాయవాదులు శ్రీకాంత్ గౌడ్, మాదే పురం నరేంద్రనాథ్ లు నిలిచారు. అలాగే క్యారమ్స్ సింగిల్ లో విజేతగా సీనియర్ న్యాయవాదైన మొహమ్మద్ అబ్దుల్ కరీం నిలువగా ద్వితీయ స్థానంలో కోర్టు సిబ్బంది బాలరాజ్ నిలిచాడు. వీరందరికీ రేపు గణతంత్ర దినోత్సవ సందర్భంగా బహుమతులు ఇవ్వనున్నారు. ఈ సందర్భంగా గెలిచిన క్రీడాకారులు మాట్లాడుతూ క్రీడల్లో పాల్గొనడం చాలా సంతోషంగా ఉందని, క్రీడల వల్ల శారీరక వ్యాయామం జరిగి మానసిక ఉల్లాసం కలుగుతుందని అన్నారు.



# సాగు నీటికై రోడ్డెక్కిన రైతులు..

**● ధర్నా రాస్తారోకో..**





**తొలిఅక్షరం/నెల్లికుదురు.జనవరి 25:** తమ పంట పొలాలు ఎండిపో తున్నాయని రైతులు సాగునీటి కోసం రోడ్డు ఎక్కిన సంఘటన మండలంలోని పార్వతమ్మ గూడెం గ్రామ సమీపంలో శనివారం జరిగింది. మండలంలోని పార్వతమ్మ గూడెం గ్రామ సమీపంలోని ఎస్ ఆర్ ఎఎస్ పి కాలువ దగ్గర రోడ్డుపై బైఠా ఇంచి ధర్నా రాస్తారోకో నిర్వ హించారు. మహబూ బాబాద్ నెల్లికుదురు ప్రధాన రహదారిపై గిరిజన రైతులు నిర్వహించిన ధర్నాతో రోడ్డుపై వచ్చి పోయే వాహనాలనుఎక్కడిక క్కడనిలిచి పోయాయి. కాలువ ద్వారా నీటిని విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ నినాదాలు చేశారు. పది రోజుల నుండి ఎస్ఆర్ఎస్ కాలువ ద్వారా నీటిని విడుదల చేసినప్పటికిని తమ పంట పొలాలకు నీరు అందడం లేదని పంటలు ఎండి పోతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. సంబంధిత అధికారులు నిర్లక్ష్య ధోరణి అవలంబించడం మూలంగానే పంట పొలాలు ఎండిపో తున్నాయని కాలువలో పేరుకుపోయిన పూడిక తెగిపోయిన కాలువలు మరమ్మత్తులకు నోచుకోలేదని ఆరోపించారు. సంబంధిత అధికారులు వచ్చి హామి ఇస్తేనే ధర్నాను విరమించడం జరుగు తుందని అన్నారు. స్థానిక పోలీసులకు జోక్యం చేసుకుని రైతులకు నచ్చచెప్పడంతో ధర్నా రాస్తారోకో విరమించారు.ఈ కార్యక్రమంలో స్థానిక రైతులు పాల్గొ న్నారు.

# సేవాలాల్ జయంతికి సెలవు దినంగా ప్రకటించాలని కేంద్రమంత్రి నీకలిసిన బంజారా నాయకులు



**తొలి అక్షరం/పాపన్నపేట , జనవరి 25:** సేవాలాల్ మహారాజ్ జయంతిని సెలవు దినం ప్రకటించాలనీ కేంద్ర హెూం శాఖ సహాయ మంత్రి శ్రీ బండి సంజయ్ కుమార్, మెదక్ ఎంపీ రఘునందన్ రావు ను కలిసి వినతి పత్రం అందజేసినట్లు బంజారా సేవాలాల్ సంఘ నాయకులు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ మేరకు కరీంనగర్ కేంద్రంలో బంజారా సేవాలాల్ సంఘ నాయకులు మంత్రి ని కలిసి శ్రీ సేవలాల్ మహారాజ్ జయంతి ఫిబ్రవరి 15న సెలవు దినం ప్రకటించాలని విజ్ఞప్తి చేశామన్నారు. వారు సానుకూలంగా స్పందించి సంఘ నాయకులకు అభినందించినట్లు తెలిపారు. ఈ విషయమై ప్రధానమంత్రి , హెూంశాఖ మంత్రులతో మాట్లాడి సెలవు దినం ప్రకటించే విధంగా కృషి చేస్తానని హామీ ఇచ్చినట్టు వారి వెల్లడించారు బంజారా సేవాలాల్ సంఘ మెదక్ జిల్లా అధ్యక్షులు రమేష్ నాయక్, బిఎస్ఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు పుల్ సింగ్ నాయక్, రాజు నాయక్, శభాష్ జాదవ్, రెడ్యా నాయక్, మోహన్ నాయక్, శ్రీనివాస్ చౌహాన్ తదితరులు పాల్గొన్నారు

# జూలూరు ధనలక్ష్మి గౌడ్‌కు గౌరవ డాక్టరేట్ ప్రదానం

**- చేసిన బ్రాంప్టన్ అంతర్జాతీయ విశ్వవిద్యాలయం**

**తొలి అక్షరం/హైదరాబాద్, జనవరి 25:** తాటికోల్ తాజా మాజీ సర్పంచ్, సర్పంచుల ఫోరమ్ రాష్ట్ర మహిళ అధ్యక్షురాలు జూలూరు ధనలక్ష్మి గౌడ్ సేవలను గుర్తించి కెనడాకు చెందిన బ్రాంప్టన్ అంతర్జాతీయ విశ్వవిద్యాలయం గుర్తించి కర్ణాటకలోని బెంగళూర్ పట్టణంలో శనివారం గౌరవ డాక్టరేట్ అందజేసింది. విశ్వవిద్యాలయ ఇంచార్జి ప్రతినిధులు, రిటైర్డ్ ఐఆర్ఎస్ అధికారి శివప్ప, సురేష్ గుప్తాలు ధనలక్ష్మిగౌడ్ కి పట్టాని అందజేశారు.






# ఇందిరమ్మ గృహాలు మంజూరు చేస్తున్న ప్రభుత్వం మాదే

**● శాసనసభ్యుడు దొంతి మాధవరెడ్డి**

**తొలిఅక్షరం/నెక్కొండ, జనవరి 25:** వరంగల్ జిల్లా నెక్కొండ మండల పరిధిలోని దిక్షకుంట్ల గ్రామంలో ఎవరు ఎన్ని అడ్డంకులు సృష్టించిన ప్రజలను రెచ్చగొట్టిన జరిగే అభివృద్ధి చేసే పనులు ఆపలేరని, 14 సంవత్సరాల అనంతరం తెలంగాణ రాష్ట్రంలో మొట్టమొదటిసారిగా ఇందిరమ్మ ఇండ్లు పక్కా గృహాలు ఇస్తున్న ఘనత మా ప్రభుత్వాని దేనిని నర్సంపేట శాసనసభ్యుడు దొంతి మాధవరెడ్డి అన్నారు. వరంగల్ జిల్లా నెక్కొండ మండలం దీక్షకుంట లో నర్సంపేట ఆర్డిఓ అధ్యక్షతన జరిగిన ప్రజా పాలన గ్రామ సభకు ముఖ్యఅతిథిగా హాజరైన ఆయన మాట్లాడుతూ 2004 నుండి 2014 వరకు రాష్ట్రంలో ఇందిరమ్మ గృహాలు మంజూరు అయినాయని,అందులో దీక్షకుంట గ్రామంలో 500 ఇండ్లు ఇచ్చిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వాని దని ఎలాంటి పక్షపాత ధోరణి లేకుండా పార్టీలకు అతీతంగా అందరికీ ఆనాడు మంజూరు చేశామని ,కెసిఆర్ పాలనలో ఒక్క గృహం కూడా రాష్ట్రంలో మంజూరు చేసిన దాఖలాలు లేవని ఆయన ఎద్దేవా చేశారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే ఇచ్చిన హామీల అమలులో ఆలస్యమైందని ఎందుచేతనంటే గత ప్రభుత్వం 6 లక్షల 50 వేల కోట్ల రూపాయలు అప్పుచేసి ఖజానా ఖాళీ చేసిందని, గత ప్రభుత్వం చేసిన అప్పులకు ప్రతినెల 7 వేల కోట్ల రూపాయలు వడ్డీ చెల్లిస్తు న్నామని ఇవన్నీ సర్దుబాటు చేసుకుని ప్రజల ముందుకు వచ్చి ఇచ్చిన హామీల అమలులో ఆలస్యమైందని అమలు నాలుగేళ్లలో ఆరు కాదు ఎన్ని అయినా ప్రజల కోసం ప్రభుత్వం పని చేస్తుందని ఇందుకోసం పార్టీ కార్యకర్తలు నిర్మోహ మాటంగా ప్రజల్లోకి వెళ్లి చెప్పాలనిఆయన అన్నారు. దీక్షకుంట గ్రామంలో ఇందిరమ్మ ఇండ్ల కోసం 767 దరఖాస్తు వచ్చాయని ఇందులో 352 ఇండ్ల స్థలాలు ఉన్న వారివి మీ అందరికీ ప్రభుత్వం మంజూరు చేస్తుందని 9 మంది దరఖాస్తుదారులు ఇళ్ల స్థలాలు లేవు ఇండ్ల కోసం దరఖాస్తు చేశారని వారికి కూడా నాలుగు సంవత్సరాలలో ఇండ్ల స్థలాలు ఇల్లు మంజూరు చేస్తుందని ఆయన అన్నారు. అలాగే ఈ గ్రామంలో రేషన్ కార్డుల కోసం 164 మంది దరఖాస్తు చేసుకున్నారని 60 మంది నూతన రేషన్ కార్డులు, మిగతా వారు ప్రస్తుతం ఉన్న వారి రేషన్ కార్డులలో కుటుంబ సభ్యులను చేర్చడం కోసం దరఖాస్తు చేసుకున్నారని, అలాగే గతంలో వైయస్ రాజశేఖర్ రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్న నాడు రుణమాఫీ చేస్తే సక్రమంగా రుణాలు చెల్లించే వారికి ఏమి ప్రయోజనం లేదా అని ప్రజలు ప్రశ్నిస్తే వారందరికీ ఉచితంగా 5000 రూపాయలు ఆనాటి ప్రభుత్వం చెల్లించిందని, మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకంలో పనులు చేస్తూ జీవితాలను గడుపుతున్న భూమిలేని నిరుపేదలకు మా ప్రభుత్వం నెలకు ?1000 ఉచితంగా సంవత్సరానికి 12000 ఇస్తున్నదని, ఈ పథకం ఇందిరా ఆత్మీయ భరోసా ఈ పథకం కింద దీక్షకుంట గ్రామంలో 102 మంది అర్హత గలవారు ఉన్నట్టుగా సిబ్బంది గుర్తించారని, అయితే ఈ పథకానికి 2023 - 24 ఆర్థిక సంవత్సరంలో కనీసం 21 రోజులు పైన పని చేసి ఉండాలనే నిబంధన ఉందని ,ఇది గమనించాల్సిన అవసరం ఎంతైనా ఉందని ఆయన అన్నారు. రైతు భరోసా కింద దీక్షకుంట గ్రామంలో ఒక వెయ్యి ఎనిమిది వందల ఇరవై తొమ్మిది ఎకరాలకు గాను 932 మంది రైతులు రైతు భరోసా పొందుతున్నారని ప్రభుత్వం గత రైతు భరోసా కన్నా అదనంగా కలిపి 12 వేల రూపాయలు ఇవ్వనున్నట్టు, ఇందుకోసం రైతులకు రెండు కోట్ల పది లక్షల రూపాయలు ఈ ఒక్క దీక్షకుంట గ్రామానికి ఇవ్వ నున్నదని, రైతు రుణమాఫీ పథకం కోసం రాష్ట్ర ప్రభుత్వం 21 వేల కోట్లు రుణమాఫీ చేసిందని రైతుకు వ్యవసాయం భారం కాకూడదని చేదోడువాదోడుగా కొంత ఆర్థిక అవసరాలు తీరుస్తుందనే ఉద్దేశంతోనే మా ప్రభుత్వం రైతులకు వెన్నంటి ఉంటు న్నదని అన్నారు. సన్నధాన్యం రైతులకు 500 రూపాయల బోనస్ చెల్లిస్తున్నామని,ఇవే కాకుండా అర్హత గల ప్రతి వ్యక్తికి పెన్షన్ ఉగాది నుండి ఇవ్వనున్నట్టు అందుకోసం ప్రభుత్వం కార్యచరణ చేయనున్నదని ఆయన అన్నారు. ఈరోజు జరిగిన ఈ గ్రామ సభలో నాలుగు పథకాలకు అధికారుల బృందం చదివిన జాబితా లలో అన్ని అర్హతలు ఉండి పేరు రానివారు ఈరోజు దరఖాస్తు చేసుకోవచ్చని, అర్హత లేని వారి పేర్లు వస్తే అధికారులకు రాతపూర్వకంగా ఇవ్వాలని, మా పథకాలు నిరంతర ప్రక్రియ అని ఆయన గుర్తు చేశారు. కానీ వినీ ఎరుగని రీతిలో రేషన్ కార్డులు మంజూరు చేయనున్నామని, ఇది చూసి తట్టుకోలేని కొందరు వ్యక్తులు కొన్ని పార్టీలు అసత్య ఆరోపణలు చేసి ప్రజలను రెచ్చగొడుతున్నారని ఎవరు ఇలాంటి తప్పుడు ప్రకటనలకు గురి కాకూడదని ఆయన పిలుపునిచ్చారు. కార్యక్రమంలో నెక్కొండ వ్యవసాయ మార్కెట్ చైర్మన్ రావుల హరిష్ రెడ్డి, తహసిల్దార్ వేముల రాజకుమార్, ఎంపీడీవో ప్రవీణ్ కుమార్ , మండల వ్యవసాయ అధికారి నాగరాజు, నెక్కొండ చెన్నారావుపేట ఎస్సైలు, మహేందర్ ,రవికుమార్ , టిపిసిసి సభ్యుడు సొంటి రెడ్డి రంజిత్ రెడ్డి , రామలింగేశ్వర ఆలయ చైర్మన్ కొమ్మారెడ్డి సుధాకర్ రెడ్డి,నెక్కొండ వ్యవసాయ మార్కెట్ డైరెక్టర్ రావుల మహిపాల్ రెడ్డి ,చల్ల శ్రీపాల్ రెడ్డి ,చల్ల పాపిరెడ్డి, మెరుగు విజయ్, కుసుమ చెన్నకేశవులు, కొల్లు సుబ్బారెడ్డి, సాయికృష్ణ ,న్యాయవాది తిరుమల్ చౌహాన్, దీక్ష కుంట గ్రామపంచాయతీ కార్యదర్శి భాను, తదితరులు పాల్గొన్నారు.

## పీర్జాదిగూడలో జాతీయ ఓటర్ల దినోత్సవ వేడుకలు

**తొలిఅక్షరం/మేడ్చల్ మల్కాజ్గిరి, మేడిపల్లి:** పీర్జాదిగూడ నగరపాలక సంస్థ కార్యాలయంలో National Voters Day వేడుకను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మేయర్ అమర్ సింగ్ ముఖ్య అతిథిగా హాజరై మున్సిపల్ కమిషనర్,అధికారులతో కలిసి ప్రార్థన ప్రతిజ్ఞ నిర్వహించారు.ఈ సందర్భంగా మేయర్ అమర్ సింగ్ జాతీయ ఓటర్ల దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేస్తూ, ప్రజలు తమ ఓటు హక్కును వినియోగించుకోవాల్సిన అవసరాన్ని తెలిపారు. అర్హులైన ప్రతి ఒక్కరూ ఓటు నమోదు చేసుకోవాలని, ఓటు హక్కును సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు.డిప్యూటీ మేయర్ కుర్ర శివ కుమార్ గౌడ్, కమీషనర్,డిఈ, కార్పొరేటర్లు, కో ఆప్షన్ సభ్యులు,మున్సిపల్ సిబ్బంది మరియు స్కూల్ విద్యార్థిని,విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



# ఐసీసి 2024 టీ20 టీమ్ ఆఫ్ ది ఇయర్ ప్రకటన

**● 11 మంది ఆటగాళ్లతో జట్టు జాబితా విడుదల**

**● సారథిగా రోహిత్ శర్మ ఎంపిక**




2024 టీ20 టీమ్ ఆఫ్ ది ఇయర్?ను అంతర్జాతీయ క్రికెట్ కౌన్సిల్ శనివారం ప్రకటించింది. గతేడాది టీ20 ఫార్మాట్?లో అత్యుత్తమ ప్రదర్శన కనబర్చిన 11 మంది ఆటగాళ్లతో జట్టును విడుదల చేసింది. ఈ జట్టుకు వరల్డ్?కప్ విన్నింగ్ కెప్టెన్ రోహిత్ శర్మనే సారథిగా ఎంపికయ్యాడు. రోహిత్ సహా ఈ జట్టులో నలుగురు టీమ్ఇండియా ప్లేయర్లకు చోటు దక్కింది. హార్దిక్ పాండ్య, జస్ప్రీత్ బుమ్రా, అర్షదీప్ సింగ్? ఉన్నారు. అయితే ఈ జట్టులో అత్యధికంగా భారత్ నుంచి నలుగురు ఆటగాళ్లు ఉండడం విశేషం. మిగతా ఏ జట్టు నుంచి కూడా ఇద్దరు ఈ జట్టులో చోటు దక్కించుకోలేదు. ఆస్ట్రేలియా, ఇంగ్లాండ్, పాకిస్థాన్, వెస్టిండీస్, జింబాబ్వే, శ్రీలంక, అఫ్గానిస్థాన్? దేశాల నుంచి ఒక్కొక్కరు ఎంపికయ్యారు. గతేడాది పొట్టి ఫార్మాట్? క్రికెట్?లో రోహిత్ శర్మ అత్యుత్తమంగా రాణించాడు. 11 మ్యాచ్?ల్లో 378 పరుగులు చేశాడు. అందులో ఓ సెంచరీ ఉంది. ఇక టీ20 వరల్డ్?కప్?లోనూ హిట్?మ్యాన్ అద్భుతంగా ఆడాడు. సూపర్ 8లో ఆస్ట్రేలియాపై 92 పరుగులతో రఫ్ఫాడించాడు. అలాగే టీమ్ఇండియా విశ్వవిజేతగా నిలవడంలోనూ కీలక పాత్ర పోషించాడు.జట్టు : రోహిత్ శర్మ (కెప్టెన్), ట్రావిస్ హెడ్, ఫిల్ సాల్ట్, బాబర్ అజామ్, నికోలస్ పూరన్, సికిందర్ రజా, హార్దిక్ పాండ్య, రషీద్ ఖాన్, వానిందు హసరంగ, జస్ప్రీత్ బుమ్రా, అర్షదీప్ సింగ్




# ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో జాతీయ ఓటర్ల దినోత్సవం

**తొలి అక్షరం/షాద్ నగర్, జనవరి25:** ప్రభుత్వం డిగ్రీ కళాశాల షాద్ నగర్ లో జాతీయ సేవా పథకం (ఎన్ ఎస్ ఎస్) ఆధ్వర్యంలో ఘనంగా జాతీయ ఓటర్ల దినోత్సవం నిర్వహించడం జరిగింది. జాతీయ ఓటర్ల దినోత్సవం పురస్కరించుకుని కళాశాల నుండి షాద్ నగర్ చౌరస్తా వరకు ఓటర్ల అవగాహన ర్యాలీ (ఎన్ ఎస్ ఎస్) ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ జానారెడ్డి ఆధ్వర్యంలో ర్యాలీ చేయడం జరిగింది. ఇరాలిలో కళాశాల విద్యార్థులు విద్యార్థులు అధ్యాపకులు పాల్గొని చౌరస్తాలో ఓటర్లు ప్రతిజ్ఞ చేయడం జరిగింది. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ కమలం మాట్లాడుతూ ఓటర్ల హక్కును వినియోగించుకోవడం మన అందరికీ బాధ్యత అని ప్రజాస్వామ్యం వర్ధిల్లాలి అంటే ఓటు గురించి అందరికీ అవగాహన కల్పించాలి విద్యార్థులు మన తల్లిదండ్రులను మన ఇరుగుపొరుగున ఉన్న మన కాలనీ వారిని అందరికీ ఓటు హక్కు గురించి తెలియ చేయాలని, సరైన నాయకులను ఎన్నుకొని దేశాభివృద్ధికి పాటుపడాలని కోరారు. కళాశాల వైస్ ప్రిన్సిపల్ శ్రీనివాస్ విద్యార్థులచే ఓటర్ల ప్రతిజ్ఞ చేయించారు.ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ ఆఫీసర్ డాకర్ జనారెడ్డి,మరియు అధ్యాపకులు జయ, విజయలక్ష్మి, శాంతి, నాదరా, సత్య నారాయణ, రవి ప్రసాద్, దీవయ్య, యాదయ్య, అరుణ, మరియు ఇతర అధ్యాపకులు తదితరులు పాలొగొన్నారు.

# ఆస్ట్రేలియన్ ఓపెన్ విజేత మాడిసన్ కీస్

2025 ఆస్ట్రేలియా ఓపెన్?లో బెలారస్ టెన్నిస్ స్టార్ సబలెంకకు షాక్ తగిలింది. ఈ టోర్నీలో శనివారం జరిగిన మహిళల సింగిల్స్ ఫైనల్?లో ఆమె ఓడింది. టైటిల్ పోరులో సబలెంకను ఢీ కొట్టిన అమెరికా అమ్మాయి మాడిసన్ కీస్ ఛాంపియన్గా నిలిచింది. హెూరాహెూరీగా సాగిన ఈ పోరులో 6-3, 2-6, 7-5 తేడాతో సబలెంకను మట్టికరిపించిన మాడిసన్ కీస్ కెరీర్?లో తొలి గ్రాండ్స్లామ్ టైటిల్ సాధించింది. ఇది మాడిసన్ కీస్కు తొలి గ్రాండ్ స్లామ్ టైటిల్ కావడం విశేషం. ఫైనల్లో విజయం ద్వారా మాడిసన్ కీస్.. ఆస్ట్రేలియా ఓపెన్ గెలిచి కేవలం 26 ఏళ్ల వయసులోనే మూడు గ్రాండ్ స్లామ్ టైటిల్స్ గెలిచిన టెన్నిస్ ప్లేయర్గా గుర్తింపు పొందాలని భావించిన సబలెంక ఆశలపై నీళ్లు చల్లింది. సబలెంక ఖాతాలో ఇప్పటికే రెండు గ్రాండ్స్లామ్ టైటిల్స్ ఉన్నాయి. మెల్బోర్న్ పార్క్లో వరుసగా 20 మ్యాచ్లు గెలిచిన రికార్డుకు బ్రేక్ పడటంతో సబలెంక తలపై టవల్ కప్పుకుని తన బాధను వ్యక్తం చేశారు. 1968లో ఓపెన్ ఎరా ప్రారంభమైనప్పటి నుంచి అతి ఎక్కువ వయస్సులో గ్రాండ్స్లామ్ టైటిల్ నెగ్గిన నాలుగో క్రీడాకారిణిగా మాడిసన్ కీస్ నిలిచింది. రేపు టోర్నీలో భాగంగా పురుషుల ఫైనల్ మ్యాచ్ జరగనుంది.

# ఐసీసీ టీ20ఐ క్రికెటర్ ఆఫ్ ది ఇయర్గా అర్ష్‌దీప్ సింగ్

వెస్టిండీస్, యూఎస్ఏలో జరిగిన ఐసీసీ పురుషుల టీ20 ప్రపంచ కప్ 2024 విజేతగా నిలిచిన భారత్.. ఎన్నో ఏళ్ల కరువుకు స్వస్తి చెప్పింది. ఇందులో అర్ష్దీప్ సింగ్ కీలకపాత్ర పోషించాడు. పవర్ప్లే, డెత్ బౌలర్‌లలో డేంజరస్ బౌలర్‌గా నిలిచాడు. ఈ క్రమంలో 2024లో భారత్ తరపున అత్యధిక వికెట్లు తీసిన ఆటగాడిగా ఐసీసీ అవార్డ్ గెలుచుకున్నాడు. ఐసీసీ పురుషుల టీ20ఐ క్రికెటర్ ఆఫ్ ద ఇయర్‌గా ఎంపికయ్యాడు. ఈ 25 ఏళ్ల లెఫ్ట్ ఆర్మర్ చాలా కాలంగా అగ్రస్థానంలో నిలిచిన సంగతి తెలిసిందే. 2022లో అంతర్జాతీయ అరంగేట్రం చేసినప్పటి నుంచి ఈ లెఫ్ట్ ఆర్మ్ పేస్ బౌలర్ సామర్థ్యంపై టీమిండియా చాలా నమ్మకం ఉంచింది. వరుసగా అవకాశాలు ఇస్తూ, ప్రోత్సహిస్తోంది. ముఖ్యంగా పొట్టి ఫార్మాట్‌లో డేంజరస్‌గా మారిన అర్షదీప్.. భారత జట్టుకు కీలక బౌలర్‌గా మారాడు. ఇక 2024 టీ20 అంతర్జాతీయ క్రికెట్‌లో ప్రపంచ స్థాయి బౌలర్‌గా తనను తాను పూర్తిగా నిరూపించుకున్నాడు. కొత్త బంతితోనూ, పాత బంతితోనూ వికెట్లు తీయడం, ఎలాంటి మైదానాల్లోనైనా సత్తా చాటడం అలవాటు చేసుకున్నాడు. కేవలం 18 మ్యాచ్‌లలో 36 వికెట్లు పడగొట్టిన అర్ష్దీప్ ఈ ఏడాది %ు%20 ఇంటర్నేషనల్స్‌లో అత్యధిక వికెట్లు తీసిన భారత బౌలర్‌గా నిలిచాడు.ఐసీసీ పురుషుల టీ20 ప్రపంచ కప్‌లో భారతదేశాన్ని టైటిల్‌కు తీసుకెళ్లడంలో కీలక పాత్ర పోషించాడు. క్యాలెండర్ ఇయర్‌లో అర్ష్దీప్ కంటే ప్రపంచంలోని నలుగురు ఆటగాళ్లు మాత్రమే ఎక్కువ %ు20×% వికెట్లు తీశారు. వారిలో సౌదీ అరేబియాకు చెందిన ఉస్మాన్ నజీబ్ (38), శ్రీలంకకు చెందిన వనిందు హసరంగా (38), యూఏఈకు చెందిన జునైద్ సిద్ధిక్ (40), హాంకాంగ్‌కు చెందిన ఎహ్సాన్ ఖాన్ (46) ముందున్నారు. ఈ బౌలర్లలో, హసరంగ మాత్రమే పూర్తి సభ్య దేశం తరపున అత్యధిక వికెట్లు పడగొట్టాడు. అర్ష్దీప్ కేవలం 15.31 సగటుతో వికెట్లు తీశాడు. అటు పవర్‌ప్లే, ఇటు డెత్ ఓవర్లలో ప్రధానంగా బౌలింగ్ చేసినప్పటికీ, ఈ సంవత్సరాన్ని 7.49ఎకానమీ రేటుతో ముగించాడు. అతను 10.80 స్ట్రైక్ రేట్‌తో వికెట్లను పడగొట్టి, బ్యాటర్లకు పీడకలగా మారాడు.





# ఆకట్టుకుంటున్న అదితి ఫొటోలు

స్టార్ డైరెక్టర్ శంకర్ కూతురు అదితి శంకర్ గురించి ప్రత్యేకంగా చెప్పాల్సిన అవసరం లేదు. ఈ చిన్నది నటిగా, నిర్మాతగా, అలాగే గాయినిగాను చాలా ఫెమస్ అయ్యింది. ఇక ఈ బ్యూటీ తెలుగు, తమిళ్ సినిమాల్లో నటిస్తూ ప్రేక్షకులను ఆకట్టుకుంటుంది. ఆతర్వాత మరోసారి అక్కినేని హీరో అఖిల్ టైహో జతకట్టింది.స్టార్ డైరెక్టర్ శంకర్ కూతురు అదితి శంకర్ గురించి ప్రత్యేకంగా చెప్పాల్సిన అవసరం లేదు. ఈ చిన్నది నటిగా, నిర్మాతగా, అలాగే గాయినిగాను చాలా ఫెమస్ అయ్యింది. ఇక ఈ బ్యూటీ తెలుగు, తమిళ్ సినిమాల్లో నటిస్తూ ప్రేక్షకులను ఆకట్టుకుంటుంది. హీరో కార్తీ నటించిన తమిళ చిత్రం విరుమాన్ సినిమా ద్వారా హీరోయిన్ గా ఇండస్ట్రీలోకి ఎంట్రీ ఇచ్చింది ఈ భామ. తొలి సినిమాతోనే మంచి విజయాన్ని అందుకుంది. అలాగే నటన పరంగా విమర్శకుల ప్రశంసలు కూడా అందుకుంది. అలాగే శివకార్తికేయన్ హీరోగా నటించిన మహావీరన్ సినిమాలోనూ హీరోయిన్ గా చేసింది. ఈ సినిమానే తెలుగులో మహావీరుడుగా రిలీజ్ అయ్యింది. కానీ ఈ సినిమా అంతగా ప్రేక్షకులను ఆకట్టుకోలేకపోయింది. ఇక ఇప్పుడు భైరవం అనే సినిమాతో రాబోతుంది. టాలీవుడ్ యంగ్ హీరోలు, బెల్లంకొండ శ్రీనివాస్, నారా రోహిత్, మంచు మనోజ్ నటిస్తున్న ఈ సినిమా త్వరలోనే ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ సినిమాలో హీరోయిన్ గా చేస్తుంది అదితి శంకర్. కాగా సినిమాలతో పాటు సోషల్ మీడియాలోనూ ఈ చిన్నది చాలా యాక్టివ్ గా ఉంటుంది. తాజాగా ఈ అమ్మడు సోషల్ మీడియాలో షేర్ చేసిన ఫోటోలు నెట్టింట తెగ వైరల్ అవుతున్నాయి. బ్లాక్ కలర్ డ్రెస్ లో మైండ్ బ్లాక్ చేసింది ఈ అమ్మడు. ఈ ఫోటోలు ఇప్పుడు సోషల్ మీడియాను షేక్ చేస్తున్నాయి. భైరవం బ్యూటీ భలే ఉందే.. అని కామెంట్స్ చేస్తున్నారు నెటిజన్స్.



# రాజాసాబ్‌లో నా పాత్రను ఊహించలేరు : నిధి అగర్వాల్

నిధి అగర్వాల్.. ప్రస్తుతం రెండు బడా సినిమాల్లో హీరోయిన్‌గా చేస్తుంది. ఈ అమ్మడు ఇప్పటివరకు చేసిన సినిమాల్లో ఒకే ఒక్క హిట్ అందుకుంది. సవ్యసాచి సినిమాతో హీరోయిన్ గా టాలీవుడ్ కు పరిచయం అయ్యింది. కానీ డిజాస్టర్ అయ్యింది. ఆతర్వాత మరోసారి అక్కినేని హీరో అఖిల్ తో జతకట్టింది. అఖిల్ హీరోగా నటించిన మిస్టర్ మజ్ను సినిమాలో హీరోయిన్ గా చేసింది కానీ ఈ సినిమా కూడా దారుణంగా నిరాశపరిచింది. ఈ సినిమా ఫ్లాప్ అవ్వడంతో అమ్మడి కెరీర్ కష్టమే అని అనుకున్నారు కొందరు. కానీ అదే టైం లో గ్లామర్ గేట్లు ఎత్తేసింది ఈ భామ. పూరిజగన్నాథ్ డైరెక్షన్ లో వచ్చిన ఇస్మార్ట్ శంకర్ సినిమాతో భారీ హిట్ అందుకుంది. ఈ సినిమాలో నటనతో పాటు తన అందంతోనూ ప్రేక్షకులను కవ్విం చింది ఈ వయ్యారి. ఆతర్వాత తిరిగి ఫ్లాప్స్ పలకరించాయి. వరుస ఫ్లాప్స్ తో సతమతం అవుతు న్న ఈ అమ్మడు ఇప్పుడు రెండు బడా సినిమాలను లైనప్ చేసింది. వాటిలో ఒకటి ప్రభాస్ హీరోగా నటిస్తున్న రాజా సాబ్, మరొకటి హరిహరవీరమల్లు. తాజాగా నిధి ప్రభాస్ సినిమా గురించి మాట్లాడుతూ.. ప్రేక్షకులు ఎక్కువగా నా నుంచి గ్లామర్ పాత్రలు ఆశిస్తారు. నేను కూడా అలాంటి పాత్రలే ఎక్కువగా చేస్తానని భావిస్తారు. రాజాసాబ్‌తో ప్రజలు నాపై ఉన్న ఈ అభిప్రా యాన్ని మార్చుకుంటారని చెప్పుకొచ్చింది. రాజాసాబ్ సినిమాలో నా పాత్ర అందరినీ ఆశ్చర్యానికి గురి చేస్తుంది. ఇందులో నా పాత్రను ప్రేక్షకులు ఊహించలేరు అని చెప్పుకొచ్చింది నిధి అగర్వాల్.

# తిరుమలను దర్శించుకున్న నితిన్

టాలీవుడ్ నటుడు నితిన్ శనివారం తిరుమల శ్రీవారిని దర్శించుకున్నారు. ఉదయం వీఐపీ దర్శన సమయంలో కుటుంబ సమేతంగా స్వామివారిని దర్శించుకొని మొక్కులు చెల్లించుకొన్నారు. తన కొడుకుతో మొదటిసారి ఆలయానికి వచ్చిన నితిన్ కుటుంబ సభ్యులను ఆలయ అర్చకులు ఆశీర్వదించి, తీర్థప్రసాదాలు అందచేశారు. ఆలయం వెలుపల హీరో నితిన్‌ను చూడటానికి, వారితో ఫోటోలు దిగడానికి భక్తులు ఉత్సాహం చూపారు. తిరుమలలో భక్తుల రద్దీ కొనసాగుతుంది. వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన భక్తులు స్వామివారి దర్శనానికి 9 కంపార్టుమెంట్లలో వేచియుండగా, టోకెన్లు లేని భక్తులకు 10 గంటల్లో సర్వదర్శనం అవుతుందని టీటీడీ అధికారులు వివరించారు. నిన్న స్వామివారిని 57,655 మంది భక్తులు దర్శించుకోగా 20,051 మంది తలనీలాలు సమర్పించుకున్నారు. భక్తులు సమర్పించుకున్న కానుకల ద్వారా రూ. 2.73 కోట్లు ఆదాయం వచ్చిందని తెలిపారు.





# రాజమౌళి ప్రాజెక్టు షురూ

టాలీవుడ్ దర్శక దిగ్గజం ఎస్.ఎస్ రాజమౌళి, సూపర్ స్టార్ మహేశ్ బాబు కాంబోలో ఒక సినిమా రానున్న విషయం తెలిసిందే. అంటూ వస్తున్న ఈ ప్రాజెక్ట్ ఎప్పుడు పట్టాలెక్కుతుందా అని అటు బాబు ఫ్యాన్స్‌తో పాటు మూవీ లవర్స్ తెగ ఎదురుచూస్తున్నారు. ఇప్పటికే పూజ కార్యక్రమాలు పూర్తి చేసుకున్న ఈ చిత్రం ప్రస్తుతం ప్రీ ప్రోడక్షన్ పనులు జరుపుకుంటుంది. ఈ నేపథ్యంలో మూవీ నుంచి సాలిడ్ అప్‌డేట్‌ను పంచుకున్నారు దర్శకుడు రాజమౌళి. ఈ మూవీ షూటింగ్ స్టార్ట్ అయినట్లు చెబుతూ.. ఒక వీడియోను విడుదల చేశాడు రాజమౌళి. సింహాన్ని (మహేశ్ బాబుని) ఎటు వెళ్లకుండా బోన్‌లో లాక్ చేసినట్లు పాస్‌పోర్ట్ చూపిస్తున్న వీడియో విడు దల చేశారు. దీనికి 'క్యాప్చర్' అనే క్యాప్షన్ పెట్టారు. అయితే ఈ వీడియోతో తాజాగా ఈ మూవీ పట్టాలెక్కబోతున్నట్లు తెలుస్తుంది. అయితే ఈ సినిమాలో ప్రియాంక చోప్రా కథానాయికగా ఫిక్స్ అయినట్లు తన పోస్ట్‌తో ఖరారు చేసింది. మరోవైపు ఈ వీడియోపై మహేశ్ బాబు, ప్రియాంక చోప్రా స్పందించారు. మహేశ్ బాబు స్పందిస్తూ.. ఒక్కసారి కమిట్ అయితే నా మాట నేనే వినను పోకిరిలోని డైలాగ్‌ను కామెంట్ చేశారు. ప్రియాంకచోప్రా స్పందిస్తూ.. ఫైనల్లీ అంటూ రాసుకొచ్చింది. అడ్వెంచర్ బ్యాక్‌డ్రాప్‌లో వస్తున్న ఈ సినిమా అమెజాన్ అడవుల నేపథ్యంలో సాగే కథతో వస్తుంది.

# మా అమ్మకు హార్ట్‌స్ట్రోక్ రాలేదు

**- బాగానే ఉంది : దిల్‌రాజ్**



ప్రముఖ నిర్మాత దిల్ రాజు ఇంట్లో ఐటీ దాడుల నేపథ్యంలో అతడి తల్లి అస్వస్థతకు గురైన విషయం తెలిసిందే. తాజాగా ఈ విషయంపై మీడియా ముందు స్పందించారు దిల్ రాజు. ఐటీ దాడులు జరుగుతున్న క్రమంలో నేను అధికారులతో ఉండగా.. ఈ నెల 19న అమ్మకి దగ్గు, జలుబు ఎక్కువయ్యి ఊపిరి తీసుకోవడంలో ఇబ్బంది ఉండడంతో ఆసుపత్రికి వెళ్లి ట్రిట్‌మెంట్ తీసుకొని ఇంటికి వచ్చింది. అయితే ఇంటికి వచ్చిన అనంతరం సడన్‌గా దగ్గు ఎక్కువ అవ్వడంతో మళ్లీ వెంటనే ఆసుపత్రికి తరలించాం. కానీ ఈ విషయంలో కొన్ని మీడియా ఛానల్స్ ఆమెకి హార్ట్ ఎటాక్ అని.. ఇంకెదో అని రాశారు. అవేం లేవు. ఆమె ప్రస్తుతం బాగానే ఉంది. ప్రస్తుతం ఆమె వయస్సు 81 ఏండ్లు. రెండు రోజులు ఆసుపత్రిలో ఉంది. ఇప్పుడు డిశ్చార్జ్ అయ్యి ఇంటికి వస్తున్నారు. లంగ్స్ ఇన్ఫెక్షన్ పెరగడం వలన దగ్గు ఎక్కువ అయ్యింది తప్ప ఇంకేం కాలేదు. మీడియాకు ఒక్కటే విజ్ఞప్తి చేస్తున్న తప్పుడు వార్తలను ప్రచారం చేయకండి అంటూ దిల్ రాజు తెలిపాడు.



# డిస్ట్రిబ్యూటర్‌ను పెళ్లి చేసుకున్న బిచ్చగాడు హీరోయిన్

కోలీవుడ్ హీరో విజయ్ ఆంటోనికి ఉన్న ఫాలోయింగ్ గురించి తెలిసిందే. వైవిధ్యమైన పాత్రలు, విభిన్నమైన సినిమాలతో ప్రేక్షకులను అలరించిన విజయ్.. హీరోగా, దర్శకుడిగా, నిర్మాతగా, సంగీత దర్శకుడిగా, గాయకుడిగా తమిళ చిత్ర పరిశ్రమలో మంచి గుర్తింపు తెచ్చుకున్నాడు. హిట్టు, ఫ్లాపులతో సంబంధం లేకుండా వరుస సినిమాలతో అలరిస్తున్నాడు. విజయ్ ఆంటోనీ కెరీర్ లో బిచ్చగాడు సినిమా చాలా స్పెషల్. ఈ మూవీని తెలుగులోకి డబ్ చేయగా మంచి రెస్పాన్స్ వచ్చింది. ఈ సినిమాతోనే తెలుగు సినీప్రియులకు దగ్గరయ్యాడు విజయ్. డబ్బింగ్ చేసిన ఈ సినిమా బాక్సాఫీస్ వద్ద ఎన్నో రికార్డ్స్ క్రియేట్ చేసింది. ఇందులో సాట్నా టైటస్ హీరోయిన్‌గా నటించింది. మొదటి చిత్రంతోనే అందం, అభినయంతో కట్టిపడేసింది. దక్షిణాదిలో చాలా ఫేమస్ అయిన సాట్నా.. యీథవన్, నీది నాదీ ఒకే కథ, తిట్టం పోట్టు తిరుదుర కూటం చిత్రాల్లో నటించి మెప్పించింది. కెరీర్ మంచి ఫాంలో ఉండగానే డిస్ట్రిబ్యూటర్‌ను ప్రేమించి పెళ్లి చేసుకుని సినిమాలకు దూరమయ్యింది. 1991 నవంబర్ 28న కేరళలోని కొచ్చిలో జన్మించిన సాట్నా.. గ్రాడ్యుయేషన్ పూర్తికాగానే ఇండస్ట్రీలోకి ఎంట్రీ ఇచ్చింది. పిచ్చైక్కారన్ (తెలుగులో బిచ్చగాడు) సినిమాతో సినీరంగంలోకి అడుగుపెట్టింది. ఈ సినిమా హిట్ కావడంతో సాట్నాకు వరుస ఆఫర్స్ క్యూ కట్టాయి. కానీ కెరీర్ మంచి ఫాంలో ఉండగానే బిచ్చగాడు సినిమాను తమిళంలో డిస్ట్రిబ్యూట్ చేసిన డిస్ట్రిబ్యూటర్ కార్తీతో ఏర్పడిన పరిచయం కాస్త ప్రేమగా మారింది. కొన్నాళ్లకు వీరిద్దరు రిజిస్టర్ మ్యారేజ్ చేసుకున్నారు. వీరి పెళ్లిపై అప్పట్లో ఆమె తల్లి పోలీసులను ఆశ్రయించింది. అప్పటికే ఒప్పుకున్న సినిమాలను వదిలేసి పూర్తిగా ఫ్యామిలీ లైఫ్ కు సిద్ధపడింది. ఈ దంపతులకు కిరణ్ కార్తిక్ అనే బాబు ఉన్నాడు. ప్రస్తుతం సాట్నా సోషల్ మీడియాలో చాలా యాక్టివ్ గా ఉంటుంది.